

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

బాబుతో నేను


## ప్యాలెస్‌లో ఉన్న సైకో జగన్‌కి వినిపించేలా...



# మోత మోగిద్దాం!!

**చంద్రబాబు గారికి మద్దతుగా**

**సెప్టెంబర్ 30, 2023...**

**రాత్రి 7 గంటల నుండి 7.05 వరకు 5 నిమిషాల పాటు...**



**5 కోట్ల ఆంధ్రులు ఒక్కటిగా...**

ఇంట్లోనో ఆఫీస్‌లోనో ఇంకెక్కడ ఉన్నా
బయటకొచ్చి గంట లేదా ప్లేట్ మీద
గరిటెతో కొట్టండి లేదా విజిల్ వేయండి.
రోడ్డు మీద వాహనంతో ఉంటే హారన్ కొట్టండి

మీరు ఏం చేసినా వీడియో తీసి
సోషల్ మీడియాలో షేర్ చేయండి

**#MothaMogiddham**

బాబుతో నేను



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

45 ఏళ్ళ నా రాజకీయ జీవితం మీద మచ్చ వేయడానికి ఎన్నో కుట్రలు జరిగాయి. కానీ ఎవరివల్లా కాలేదు. ఎందుకంటే నిప్పులా బతికా.. తెలుగు ప్రజల బాగు గురించి ఆలోచించడం తప్ప, నాకు మరొక ధ్యాస ఉండదు. ప్రజల గురించి పోరాడుతున్నా కాబట్టే బెదిరింపులు...అక్రమ అరెస్టులు. ఇవి ఏవీ నన్ను, నా ప్రజల నుండి వేరుచేయలేవు. ప్రభుత్వ అక్రమాలపై నా పోరాటాన్ని ఆపలేవు. అంతిమంగా గెలిచేది ప్రజాస్వామ్యమే. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


జగన్ రెడ్డి దళిత వ్యతిరేకి : ఆనంద్ బాబు 4

ఐఆర్ఆర్ అలైన్‌మెంట్‌లో రూ. 7 కోట్ల నా సొంత భూమి కూడా పోయింది, నేను అవినీతి చేస్తానా: నారాయణ 5

డ్రైవర్లకు ఇచ్చేది గోరంత.. జగన్‌రెడ్డి దోచుకునేది కొండంత: గొట్టుముక్కల 5

జగన్‌రెడ్డి భారీమూల్యం చెల్లిస్తారు: ఆనంద్ సూర్య 4




# మోత మోగిద్దాం..!

## ప్రజాగ్రహాన్ని సైకో జగన్‌కు వినిపిద్దామని యువనేత లోకేష్ పిలుపు

అమరావతి చైతన్యరథం: టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మోత మోగిద్దాం పేరుతో వినూత్న నిరసనకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు ఇచ్చారు. ఈ నెల 30వ తేదీ శనివారం రాత్రి 7 గంటల నుంచి 7.05 నిమిషాల మధ్య ప్రజలు తాము ఉన్న చోటనే సైకో జగన్‌కు వినిపించేలా ఏదో ఒక శబ్దం వచ్చేలా మోత మోగించాలన్నారు. టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నెల 30న మోత మోగిద్దాం పేరుతో వినూత్న నిరసన కార్యక్రమానికి టీడీపీ పిలుపునిచ్చింది. చంద్రబాబుకు మద్దతుగా శనివారం రాత్రి 7 గంటల నుంచి రాత్రి 7.05 గంటల వరకు ఐదు నిమిషాల పాటు ప్రజలంతా సీఎం జగన్‌కు వినిపించేలా ఏదో ఒక రకంగా మోత మోగించాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో ట్వీట్ చేశారు. నియంత ముందు మొరపెట్టుకుంటే ఫలితం ఉండదని... అధికార మత్తు వదిలేలా మోత మోగించాల్సిందేనంటూ ప్రత్యేక పోస్టర్‌ను ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఐదు కోట్ల

మిగతా 2లో..




మీ నిశ్శబ్దాన్ని బ్రేక్ చేయండి: భువనేశ్వరి 2

# చేసేది దగా.. ఉద్ధరిస్తున్నానని గొప్పలు!

## సంక్షేమంలో జగన్ మోసాల గుట్టు విప్పిన అచ్చెన్న



### వాహన మిత్ర - కేస్‌స్టడీ

| | |
|---|---|
| వాహన మిత్ర ద్వారా ఏటా ఇస్తున్నది: రూ. 10,000 | పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరల భారంతో ఏడాదికి : రూ. 25.000 |
| | పోలీస్ & ఆర్‌టీవో అధికారులు జరిమానాలు రూ.10.000 |
| | పెరిగిన మద్యం ధరలవల్ల రూ.45,000 |
| | ఫిట్‌మెంట్, బ్రేక్ సర్వీసు మరియు గ్రీన్ ట్యాక్స్ రూ.5.000 |
| | గుంతల రోడ్ల వల్ల పెరిగిన రిపేర్ల ఖర్చు రూ.15.000 |

జగన్‌రెడ్డి గుంజుకున్న మొత్తం రూ. 1,00,000

జగన్‌రెడ్డి ఇచ్చేదానికన్నా గుంజుకునేది ఎన్నో రెట్లని విమర్శ

నవరత్నాలు కాదు నవమోసాలని ధ్వజం

ఏటా బడ్జెట్ పెరుగుతున్నా.. సంక్షేమం ఖర్చు శాతం ఎందుకు తగ్గుతోందని నిలదీత

2



## ఇతర రాష్ట్రాల అభివృద్ధే.. మీ ప్రభుత్వ అజెండానా!

### - జగన్‌కు బ్రాహ్మణి సూటి ప్రశ్న -

అమరావతి: ఇతర రాష్ట్రాల అభివృద్ధి అజెండాగా ఏపీ ప్రభుత్వం ఎందుకు పనిచేస్తోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సతీమణి బ్రాహ్మణి ఎక్స్ వేదికగా జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్కిల్ డెవలప్‌మెంట్ అక్రమ కేసులో నారా చంద్రబాబు అరెస్ట్, తర్వాత నారా లోకేష్‌ని కూడా అరెస్ట్ చేయబోతున్నారనే ప్రచారం నేపథ్యంలో రాజకీయాల్లోకి బ్రాహ్మణి ఎంట్రీపై ఊహాగానాలు వెలువడుతున్న తరుణంలో ఆమె ఆసక్తికర ట్వీట్ చేశారు. పరిశ్రమలు తరలిపోవడంపై ఏపీ ప్రభుత్వాన్ని నిలదీశారు. సులభతర వ్యాపారం, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలిపి అందరూ గర్వపడేలా చేశారన్నారు. ఇప్పుడు అమర్ రాజా నుంచి లులు వరకూ ఎన్నో పరిశ్రమలు ఏపీ నుంచి తెలంగాణకు తరలిపోయాయన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులు 'పుష్ అవుట్, పుల్ ఇన్' సూత్రంలో భాగంగా ఏపీ నుంచి తరిమివేయబడి తెలంగాణకు లాక్కోబడుతున్న కారణాల అంతర్యం ఏమిటి? అని ప్రశ్నించారు. లులు, అమర్‌రాజ లాంటి కంపెనీలు రాష్ట్రం నుంచి తరలిపోవడంపై 'ది ప్రింట్' వెబ్‌సైట్‌లో వచ్చిన కథనాన్ని తన ట్వీట్‌కు బ్రాహ్మణి జత చేశారు.

## రెండు కేసుల్లో లోకేష్‌కు ఊరట!



- ఐఆర్ఆర్ కేసులో లోకేష్‌ను అరెస్ట్ చేయం
- సీఆర్‌పీసీ 41ఏ కింద నోటీసు ఇస్తామని తెలిపిన ఏజీ
- అరెస్ట్‌పై ఆందోళన లేనందువల్ల బెయిల్ పిటిషన్‌పై విచారణ ముగిస్తున్నామన్న హైకోర్టు
- స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్టోబర్ 4 వరకు అరెస్ట్ వద్దన్న హైకోర్టు
- ఫైబర్ గ్రిడ్ కేసులో బెయిల్‌పై విచారణ 4కు వాయిదా

3

## ఐఆర్ఆర్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్

విచారణ అక్టోబర్ 3కు వాయిదా

స్కిల్ కేసులో బెయిల్ పిటిషన్ విచారణ 3కు వాయిదా

ఫైబర్ గ్రిడ్ కేసులో విచారణ అక్టోబర్ 4కు వాయిదా...

3

ఐఆర్ఆర్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్

# విచారణ అక్టోబర్ 3కు వాయిదా



అమరావతి: ఇన్నర్ రింగ్‌రోడ్డు (ఐఆర్ఆర్) కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ అక్టోబర్ 3వ తేదీకి వాయిదా పడింది. రెండ్రోజుల క్రితం చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థలూత్రా వర్చువల్‌గా వాదనలు వినిపించారు. అ తర్వాత సీఐడీ తరపున ఏజీ శ్రీరామ్ వాదనలు కొనసాగించారు. ఏజీ వాదనలకు శుక్రవారం లూత్రా కౌంటరు వాదనలు వినిపిస్తూ... కేవలం రాజకీయ దురుద్దేశంతోనే సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారని కోర్టు దృష్టికి తెచ్చారు. దీంతో తదుపరి వాదనలు కొనసాగించేందుకు విచారణ అక్టోబరు 3కు వాయిదా వేస్తున్నట్టు న్యాయమూర్తి తెలిపారు. రాజధాని నగరానికి సంబంధించిన బృహత్ ప్రణాళిక డిజైనింగ్, ఇన్నర్ రింగ్‌రోడ్డు, దాన్ని అనుసంధానించే రహదారుల ఎలైన్‌మెంట్‌లో అక్రమాలు చోటు చేసుకున్నాయని వైకాపా ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి 2002 ఏప్రిల్ 27క ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అదే ఏడాది మే 9 పలువురిపై సీఐడీ కేసు నమోదు చేసింది. చంద్రబాబును మొదటి నిందితుడిగా పేర్కొంది. ఈ కేసులో తనకు బెయిలు మంజూరు చేయాలని చంద్రబాబు పిటిషన్ వేశారు.

**స్కిల్ కేసులో బెయిల్ పిటిషన్ విచారణ 3కు వాయిదా**

స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ విచారణ అక్టోబర్ మూడో తేదీకి వాయిదా పడింది.. హైకోర్టులో ఈ పిటిషన్ పై ప్రభుత్వ తరుపున ఏజీ శ్రీరామ్ వాదనలు వినిపించారు. అంతకు ముందు చంద్రబాబు తరుపున సిద్ధార్థ లూథ్రా తన వాదనలను కోర్టు దృష్టి తెచ్చారు.. అనంతరం విచారణను వాయిదా వేస్తున్నట్లు న్యాయమూర్తి ప్రకటించారు..

**ఫైబర్ గ్రిడ్ కేసులో విచారణ అక్టోబర్ 4కు వాయిదా...**

ఫైబర్ గ్రిడ్ కేసులో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముందస్తు బెయిల్ కోరుతూ లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా దానిపై విచారణను అక్టోబర్ 4 వరకు వాయిదా వేస్తున్నట్టు హైకోర్ట్ వెల్లడించింది. ఫైబర్ గ్రిడ్ కేసులో చంద్రబాబు పేరు ఉందని అయన లాయర్లు చెబుతున్నారని, తాము దీనికి సంబంధించి ప్రభుత్వం నుంచి ఆదేశాలను తీసుకోవాల్సి ఉంటుందని, అందుకే తమకు వాయిదా కావాలని సీఐడీ తరపున లాయర్లు చెప్పడంతో విచారణను కోర్ట్ వాయిదా వేసింది. కాగా చంద్రబాబుపై సీఐడీ అధికారులు విజయవాడ ఏసీబీ కోర్టులో పీటీ వారెంట్ దాఖలు చేసిన నేపథ్యంలోనే చంద్రబాబు లాయర్లు ముందస్తు బెయిల్ కోసం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు.

## తెలుగు ఎన్ఆర్ఐలకు నారా లోకేష్, బ్రహ్మణి పిలుపు



అమరావతి (చైతన్యరథం): విదేశాల్లో ఉంటున్న తెలుగువారికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆయన సతీమణి నారా బ్రహ్మణి ప్రత్యేక పిలుపునిచ్చారు. చంద్రబాబుకు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ 30 సెప్టెంబర్ 2023 భారత కాలమానం ప్రకారం (IST) సాయంత్రం 7 గంటల నుండి 7.05 నిమిషాల వరకు "మోత మోగిద్దాం" అనే కార్యక్రమానికి మద్దతుగా విదేశాల్లో నివాసం ఉంటున్న ప్రతి తెలుగు పౌరుడు అదే సమయానికి మీరు ఎక్కడ ఉంటే అక్కడ అధికార మత్తు వదిలేలా మోత మోగించండి. ఈ 5 నిమిషాలు ప్యాలెస్‌లో ఉన్న సైకో జగన్‌కి వినిపించేలా ఏదో ఒక రకంగా మోత మోగించండి. మీరు ఏం చేసినా దాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో షేర్ చేయండి. అని పిలుపునిచ్చారు.

## అక్రమ కేసులతో టీడీపీ నేతల్ని, కార్యకర్తల్ని భయపెట్టడం జగన్ తరం కాదు

**చంద్రబాబును సీఎంను చేసే వరకు విశ్రమించం : శ్రీరామ్ చినబాబు**



అమరావతి (చైతన్యరథం): అక్రమ కేసులతో టీడీపీ నేతల్ని, కార్యకర్తల్ని భయపెట్టడం జగన్ తరం కాదని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు అన్నారు. అంగల్లు ఘటనలో హత్యాయత్నం, మారణాయుధాల కేసులో శ్రీరాం చినబాబుకు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.....అక్రమ కేసులతో టీడీపీ నేతల్ని, కార్యకర్తల్ని భయపెట్టడం జగన్ తరం కాదన్నారు. పార్టీ కోసం ప్రాణాలిచ్చే కార్యకర్తలున్న పార్టీ టీడీపీ, అక్రమ కేసులకు భయపడతామా? అని ప్రశ్నించారు. ఇక ముందు కూడా వైసీపీ అరాచక పాలనపై రెట్టించిన ఉత్సాహంతో పోరాటం సాగిస్తామని చంద్రబాబు నాయుడుని మళ్లీ ముఖ్యమంత్రిని చేసే వరకు విశ్రమించబోమని శ్రీరామ్ చినబాబు అన్నారు.




## రెండు కేసుల్లో లోకేష్‌కు ఊరట!

అమరావతి చైతన్యరథం : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు శుక్రవారం రెండు కేసుల్లో ఊరట లభించింది. అమరావతి ఐఆర్ఆర్ కేసులో ఆయనను అరెస్ట్ చేయబోమని, 41 ఏ నోటీసులు ఇచ్చి విచారిస్తామని ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ హై కోర్టుకు చెప్పారు. దీంతో అరెస్ట్ ఆందోళన లేదు కాబట్టి ఈ కేసులో లోకేష్ దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ముగిస్తున్నట్లు హై కోర్టు ప్రకటించింది.

అదే విధంగా స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో లోకేష్‌ను అక్టోబర్ 4వ తేదీ వరకు అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ముందస్తు బెయిల్ కోసం లోకేష్ దాఖలు చేసుకున్న పిటిషన్‌పై విచారణ ఈ సందర్భంగా ఈ మేరకు సీఐడీని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను అక్టోబర్ 5వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు ఏపీ ఫైబర్ గ్రిడ్ కేసులో నారా లోకేశ్ పెట్టుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ పై విచారణను అక్టోబర్ 4కు వాయిదా వేస్తున్నట్టు హైకోర్టు తెలిపింది.

**ఊహించని పరిణామం**

అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్) కేసులో ఏ 14గా ఉన్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా శుక్రవారం ఊహించని పరిణామం చోటు చేసుకుంది. లోకేష్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ కేసులో లోకేశ్‌ను అరెస్ట్ చేయబోమని, సీఆర్పీసీ సెక్షన్ 41 ఏ కింద నోటీసులు ఇస్తామని కోర్టుకు అడ్వొకేట్ జనరల్ తెలిపారు. ఎఫ్ఐఆర్ లో దర్యాప్తు అధికారి మార్పులు చేశారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. 41ఏ కింద లోకేశ్ కు నోటీసులు ఇచ్చి విచారిస్తామని ఏజీ తెలిపారు. ఒకవేళ దర్యాప్తునకు లోకేష్ సహకరించకపోతే, ఆ విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకొస్తామని, ఆ తర్వాత అరెస్ట్ చేస్తామని చెప్పారు. 41 ఏ నిబంధనలను పూర్తిగా పాటిస్తామని చెప్పారు. ఈ నేపథ్యంలో హైకోర్టు స్పందిస్తూ... 41 ఏ నోటీసులు అంటే.. లోకేష్ అరెస్ట్ పై ఆందోళన లేనందువల్ల విచారణను ముగిస్తున్నా మని తెలిపింది. మరోవైపు, లోకేష్‌పై నమోదు చేసిన అవినీతి నిరోధక చట్టంలోని పలు సెక్షన్లను ఎఫ్ఐఆర్ నుంచి తొలగించినట్టు న్యాయనిపుణులు చెపుతున్నారు.

**స్కిల్ కేసులో 4 వరకూ అరెస్ట్ వద్దు**

మరోపక్క స్కిల్ డెవలప్ మెంట్ కేసులో టీడీపీ యువనేత నారా లోకేష్‌కు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. ఈ కేసులో లోకేష్‌ను అక్టోబర్ 4వ తేదీ వరకు అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ముందస్తు బెయిల్ కోసం లోకేష్ దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా అక్టోబర్ 4వ తేదీ వరకు లోకేశ్ ను అరెస్ట్ చేయవద్దని సీఐడీని హైకోర్టు అదేశించింది. తదుపరి విచారణను అక్టోబర్ 5వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు ఏపీ ఫైబర్ గ్రిడ్ కేసులో నారా లోకేష్ పెట్టుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ పై విచారణను వాయిదా వేసింది. ఈ కేసులో విచారణను అక్టోబర్ 4 వరకు వాయిదా వేస్తున్నట్టు హైకోర్టు తెలిపింది.

**స్కిల్ అక్రమ కేసులో లోకేష్ పేరు ఉందా లేదా ??**

ఇదిలావుండగా... స్కిల్ డెవలప్‌మెంట్ అక్రమ కేసులో నారా లోకేష్ పేరు ఉందా లేదా అనేది ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. లోకేష్ పేరు లేదని చెబుతున్నప్పటికీ.. చంద్రబాబు అరెస్ట్ తర్వాత సీఐడీ చీఫ్ సంజయ్ మీడియాతో మాట్లాడుతూ ఈ కేసుకు సంబంధించిన నిధులు లోకేష్‌కు వచ్చాయని అన్నారు. అయితే లోకేష్‌కి ఈ శాఖతో ఎలాంటి సంబంధం లేదు. లోకేష్ పంచాయతీరాజ్, ఐటీ శాఖలు నిర్వహించారు. అయితే కిలారు రాజేష్ ద్వారా వచ్చాయని సీఐడీ చెబుతోంది. అయితే అంతకుముందు కిలారు రాజేష్ ఇంటి దగ్గర ఐటీ అధికారులు తనిఖీలు చేసి ఎటువంటి ఆధారాలు దొరకనందున ఆ కేసును మూసేశారు. కానీ కిలార్ రాజేష్ షెల్ కంపెనీల ద్వారా నారా లోకేష్‌కు డబ్బులు వచ్చాయని సీఐడీ చెబుతోంది. దర్యాప్తు చేస్తున్నామని, ఆధారాలు లభిస్తే అదుపులోకి తీసుకునే అవకాశం ఉందని సీఐడీ అధికారులు పేర్కొన్నారు. అంతేకాదు వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఇదే పాట పాడడంతో ముందస్తు బెయిల్ కావాలంటూ లోకేష్ తరపు న్యాయవాదులు లంచ్ మోషన్ దాఖలు చేశారు.






# జగన్ రెడ్డి దళిత వ్యతిరేకి

## దళితుడిని కిరాతకంగా చంపిన వాడితో సీటు, స్వీట్లు పంచుకోవడం అందుకు నిదర్శనమన్న ఆనంద్ బాబు

- వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబుని పార్టీ నుంచి సస్పెండ్ చేశామన్న జగన్ రెడ్డి...అతనితో కలిసి వేదిక ఎలా పంచుకున్నాడు?
- దళితుల్ని వంచించడానికే జగన్ రెడ్డి అనంత బాబు సస్పెన్షన్‌పై ఉత్తుత్తి ప్రకటనలు చేయించాడా?
- మాట్లాడితే నా ఎస్సీలు అని గుండెలు బాదుకుంటూ గొంతు చించుకునే జగన్ రెడ్డి అనంతబాబుపై ఏం చర్యలు తీసుకుంటాడో చెప్పాలి



అమరావతి చైతన్యరథం: దళితుల ఓట్లు గంపగుత్తగా దండుకొని ముఖ్యమంత్రి అయిన జగన్ రెడ్డి ఏలుబడిలో అదే దళితులపై 2,000 వరకు దారుణాలు జరిగాయని, వైసీపీ నేతలే హత్యలు, అత్యాచారాలు, దూషణలు, దాడులకు తెగబడుతున్నా ఏనాడూ జగన్ రెడ్డి మాటమాత్రంగా కూడా స్పందించలేదని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళితుల్ని మోసగించడా నికే జగన్ రెడ్డి అనంతబాబుని పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్టు ఉత్తుత్తి ప్రకటనలు ఇచ్చాడన్నారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు (అనంత ఉదయ్ భాస్కర్) తన వద్ద డ్రైవర్‌గా పనిచేసే దళిత యువకుడు సుబ్రహ్మణ్యాన్ని దారుణంగా కొట్టి చంపి, అతని శవాన్ని డోర్ డెలివరీ చేసి, ఆ సమయంలో గర్భవతిగా ఉన్న మృతుడి భార్యను బెదిరించి వెళ్లాడు. అంత అమానుషానికి పాల్పడిన తన పార్టీ ఎమ్మెల్సీపై ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ రెడ్డి ఒక్క చర్య కూడా తీసుకోలేదు. పైగా అతనికి ఇంకా అధిక ప్రాధాన్యత ఇచ్చి, ఈ నీతిమాలిన ముఖ్యమంత్రి అక్కున చేర్చుకున్నాడు. తన డ్రైవర్ ను చంపింది తానేనని అనంతబాబు ఒప్పుకున్నందున అతన్ని తమ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు ఆ జిల్లా వైసీపీ నాయకత్వం మొక్కుబడిగా ప్రకటించి చేతులు దులుపుకుంది. జగన్ రెడ్డి అధికారంలో ఉంటే, అతని కింద పనిచేసే పోలీసులు హత్యానేరం ఒప్పుకున్న వైసీపీ ఎమ్మెల్సీపై ఎందుకు చట్టపరమైన చర్యలు తీసుకోలేదు? ఎమ్మెల్సీని సస్పెండ్ చేశామని చెప్పిన వారు... తరువాత మరలా వైసీపీ సమావేశంలో అతనికి ఎనలేని ప్రాధాన్యత ఇచ్చి మరీ జగన్‌రెడ్డి పక్కనే కూర్చొబెట్టి రాచ మర్యాదలు చేయడమేంటి? అంటే దళితుల్ని మోసగించడానికి ఊరికే అనంత బాబుని సస్పెండ్ చేసినట్టు ఉత్తుత్తి ప్రకటనలు ఇచ్చారా? సస్పెండ్ అయిన వ్యక్తి పార్టీ సమావేశానికి వచ్చాడని తోటి వైసీపీ సభ్యులెవరూ ఆ పార్టీ జిల్లా నాయకత్వాన్ని, రాష్ట్ర నాయకత్వాన్ని ఎందుకు ప్రశ్నించలేదని ఆనంద్ బాబు నిలదీశారు.

### దళితుడిని చంపిన అనంతబాబుని ఎందుకు వైసీపీలో కొనసాగిస్తున్నాడు?

దళితుడిని చంపానని చెప్పిన వ్యక్తి తమ పార్టీలో కొనసాగుతూ.. తమతో చెట్టాపట్టాలేసుకొని తిరుగుతుంటే, వైసీపీలోని దళిత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు సిగ్గు లేకుండా ప్రవర్తిస్తున్నారు. శవాలను భుజానేసుకొని ఇళ్ల ముందు పడేసే వ్యక్తికి నిస్సిగ్గుగా మద్దతివ్వడం వైసీపీ దళిత నేతలకే చెల్లింది. మాట్లాడితే గుండెలు బాదుకుంటూ నా ఎస్సీలు... నా ఎస్టీలు అని గొంతు చించుకునే జగన్ రెడ్డి దళితుడిని చంపిన ఎమ్మెల్సీని పార్టీలో ఎలా కొనసాగిస్తున్నాడు? తమపార్టీ సమావేశాలకు ఎలా రానిస్తున్నాడు? హత్యచేసి బెయిల్ పై బయటకు వచ్చినంత మాత్రాన అనంతబాబు నిర్దోషి అయిపోతాడా? అనంతబాబుకి బెయిల్ రావడానికి జగన్ రెడ్డే సహకరించాడు. వివేకా హత్య కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న శివశంకర్ రెడ్డి తరుపున న్యాయస్థానంలో వాదనలు వినిపించిన ప్రముఖ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీనే... అనంత్ బాబు తరుపున అతని బెయిల్ పిటిషన్ పై వాదించాడు. జగన్ రెడ్డి తన పార్టీ సొమ్ము లాయర్లకు ఇచ్చి అనంతబాబుకి బెయిల్ వచ్చేలా చేశాడు. ప్రభుత్వ సహకారంతో తానే హత్య చేసిన వాడికి బెయిల్ ఇప్పించి, తానే అతన్ని మీటింగుల్లో పక్కన కూర్చొబెట్టుకోవడం ద్వారా తాను దళితజాతికి వ్యతిరేకమని, వారి పొడే తనకు గిట్టదని చెప్పకనే చెప్పాడని ఆనంద్ బాబు విమర్శించారు.

### ముఖ్యమంత్రి దళితద్రోహి అనడానికి అనంతబాబు విషయంలో వ్యవహరించిన తీరే నిదర్శనం

చంపిన అనంతబాబు బహిరంగసభ పెట్టుకోవడానికి కూనవరంలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్ కేటాయించి, ఆ సభకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రత కల్పించారు. అనంతబాబు జైల్లో ఉన్నప్పుడు స్థానిక వైసీపీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అతని చిత్రపటానికి పాలాభిషేకాలు చేయించారు. వైసీపీ నుంచి నిజంగా అనంతబాబు సస్పెండ్ అయితే ఆ పార్టీ ఎమ్మెల్యేలు, పోలీసులు అతనికి ఈ విధంగా ఊడిగం చేస్తారా? ఉత్తుత్తి సస్పెన్షన్‌తో దళితుల్ని జగన్ రెడ్డి వంచిందాడు అనడానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుంది? వైసీపీ దళిత వ్యతిరేక పార్టీ.. ముఖ్యమంత్రి దళిత ద్రోహి అనడానికి అనంతబాబు వ్యవహారమే నిదర్శనం. అనంతబాబుపై చర్యలు తీసుకోకుండా అతన్ని వెనకేసుకొచ్చిన జగన్ రెడ్డికి, అతని పార్టీకి వచ్చే ఎన్నికల్లో దళితులు చెప్పుతో కొట్టినట్టు బుద్ధిచెప్పాలి. గిరిజన ప్రాంతంలో అనంతబాబు చేసే అరాచకాలు అన్నీ..ఇన్నీకావు. అధిక వడ్డీకి గిరి జనులకు, దళితులకు డబ్బులిస్తూ వారి నుంచి ఎక్కువసొమ్ము కొట్టేస్తూ, వారి రక్తాన్ని తాగుతుంటాడు. తాను ఎస్టీనని తప్పుడు ధృవీకరణ పత్రం పొంది ఎంపీపీగా పోటీ చేశాడు. అదే అనంతబాబు తరువాత ఓసీ కోటాలో జడ్పీ ఛైర్ పర్సన్‌గా పోటీ చేశాడు. 2019 ఎన్నికలకు ముందు ఒక దశలో జగన్ రెడ్డి.. అనంతబాబుకి ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలని నిర్ణయించుకున్నాడు. అతని కులంపై అభ్యంతరాలు రావడంతో నాడు జగన్ వెనక్కి తగ్గాడు. ప్రశాంతతకు మారుపేరైన ఏజెన్సీ ప్రాంతాన్ని గంజాయి సాగు.. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చాడు. రంపచోడవరం మన్యం ప్రాంతంలో వందల కోట్ల విలువైన గంజాయి సాగు చేస్తూ, దాన్ని అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ, రంగురాళ్ల వ్యాపారం చేస్తూ, గిరిజనుల సంపద దోచుకుంటూ, ఎప్పటికప్పుడు తాడేపల్లి ప్యాలెస్‌కు వందలకోట్ల కప్పం కడుతున్నాడనే అనంతబాబు పై చర్యలు తీసుకోవడానికి ముఖ్యమంత్రి ధైర్యం చేయడం లేదు. జగన్ రెడ్డి నాయకత్వంలో దళితులపై దాడులు.. దారుణాలు లెక్కలకు అందనన్ని జరిగాయి. దేశమంతా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ సమర్థవంతంగా అమలవుతుంటే, జగన్ జమానాలో మాత్రం ఆ యాక్ట్ వైసీపీ వారికే ఆయుధంగా మారింది. జగన్ రెడ్డికి ఏమాత్రం సిగ్గు, శరం ఉన్నా తక్షణమే అనంతబాబుని వైసీపీ నుంచి సస్పెండ్ చేయాలి. దళితుడిని చంపిన వాడితో ముఖ్యమంత్రి స్థానంలో ఉండి సీటు..స్వీట్లు ఎలా పంచుకున్నాడో జగన్ రెడ్డి దళితులకు చెప్పాలి. చేవ చచ్చి బతుకుతున్న వైసీపీ దళిత నేతలు.. మంత్రులు ఇప్పటికైనా దళితద్రోహి జగన్ రెడ్డిని కాలర్ పట్టుకొని నిలదీయాలని ఆనంద్ బాబు హితవు పలికారు.

# జగన్‌రెడ్డి భారీమూల్యం చెల్లిస్తారు



- రాష్ట్రాభివృద్ధి.. ప్రజాశ్రేయస్సు కోసం పాటుపడే నాయకుడిని అన్యాయంగా జైలుకు పంపారు
- చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే జగన్ రెడ్డి బొక్కిందంతా కక్కించి కటకటాల్లోకి పంపటం ఖాయం
- చంద్రబాబు తప్పు చేయలేదనడానికి.. ప్రజల నిరసనలే నిదర్శనం
- ధ్వజమెత్తిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య

**అమరావతి చైతన్యరథం:** రాష్ట్రాభివృద్ధి.. ప్రజాశ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడే నాయకుడు చంద్రబాబును అన్యాయంగా జైలుకు పంపిన జగన్ రెడ్డి.. భవిష్యత్‌లో భారీమూల్యమే చెల్లించుకుంటాడని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు అవినీతి చేశాడని వైసీపీ నేతలు, మంత్రులతో పాటు, ఆ పార్టీ పేటీఎమ్ బ్యాచ్ పిచ్చికుక్కల్లా వాగుతున్నార న్నారు. నోటికొచ్చినట్టు విషప్రచారం చేసేముందు టీడీపీ అధినేత తప్పు చేశాడని నిరూపించే ఆధారాలు, సాక్ష్యాలు ఏం ఉన్నాయో నీతిమాలిన వాళ్లు చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అని ప్రజల్ని నమ్మించి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నాలుగున్నరేళ్లలో సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని సొంతం దోచేశాడన్నారు. గతంలో తండ్రి అధికారంతో లక్ష కోట్లు కొట్టేసి, ఈడీ ద్వారా రూ.43వేలకోట్లు జప్తు కాబడి, 16నెలలు జైల్లో ఉండివచ్చిన జగన్.. తనకు మాదిరిగానే చంద్రబాబును కూడా జైలుకు పంపించాలనే దుగ్ధతోనే అకారణంగా ప్రజలు మెచ్చిన నాయకుడిని జైలుపాలు చేశాడు. చంద్రబాబునాయుడు తప్పు చేయలేదు అనడానికి.. ప్రజలంతా ఆయన వెన్నంటే ఉన్నారనడానికి రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలు.. దీక్షలు.... ధర్నాలే నిదర్శనం. అవేవీ చూడలేని దుస్థితిలో జగన్ రెడ్డి ఉన్నాడు. పోలీసులను అడ్డం పెట్టుకొని ప్రజాగ్రహాన్ని అణచివేయడానికి కుటిలయత్నాలు చేస్తున్నాడు. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా 2.13 లక్షల మంది యువత నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందితే, వారిలో 75వేల మంది ఉద్యోగాలు పొందారు. అలాంటి గొప్ప ప్రాజెక్ట్ ను నీరుగార్చి, తన దురహంకారంతో జగన్ రెడ్డి యువత జీవితాలను అంధకారం చేశాడని ఆనంద్ సూర్య విమర్శించారు.

### అక్రమకేసు అధికారులను విచారించడం లేదు?

స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు.. దాని అమలు.. నిధుల విడుదలలో కీలక పాత్ర పోషించిన అధికారులైన అజయ్ కల్లం రెడ్డి..ప్రేమచంద్రారెడ్డిలపై చర్యలు తీసుకోకుండా.. కేబినెట్ అప్రూవల్ తో రాష్ట్రవ్యాప్తంగా సమర్థవంతంగా అమలైన ప్రాజెక్ట్ లో అవినీతి జరిగిందని జగన్.. అతని తాబేదారు సీఐడీ ఎలా చెబుతాయి? ప్రతిపక్షనేతపై పెట్టింది అక్రమకేసు కాబట్టే... ఈ ప్రభుత్వం ముఖ్యమంత్రి అధికారుల జోలికి వెళ్లడం లేదని ఆనంద్ సూర్య అన్నారు.

### బ్రాహ్మణులు పూజలు.. యజ్ఞాలు..హెూమాలు నిర్వహిస్తున్నారు

చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటకు వస్తారు. కడిగిన ముత్యంలా ఆయన తిరిగి కార్యోన్ముఖుడై కదన రంగంలోకి దూకే రోజు దగ్గర్లోనే ఉంది. రాష్ట్రంలోని బ్రాహ్మణులంతా చంద్రబాబు త్వరగా జనంలోకి రావాలని కాంక్షిస్తూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు... హెూమాలు.. యజ్ఞాలు నిర్వహిస్తున్నారు. మొన్న గుంటూరులో చండీయాగం.. నేడు తిరుపతిలో ప్రత్యంగిరా హెూమం జరిగాయి. బ్రాహ్మణులతో పాటు అన్నివర్గాల వారు ఆ కార్యక్రమాల్లో పాల్గొని చంద్రబాబు కోసం ప్రార్థిస్తున్నారని ఆనంద్ సూర్య చెప్పారు.

### జగన్ రెడ్డి బొక్కిందంతా కక్కించి కటకటాలపాలు చేయడం ఖాయం

వచ్చే ఎన్నికల్లో టీడీపీ అఖండ విజయం సాధించి.. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కాబోతున్నారు. అధికార మదంతో.. నేడు హద్దులు మీరి ప్రవర్తించిన వారంతా టీడీపీ ప్రభుత్వం రాగానే గుక్కపెట్టి ఏడుస్తారు. తప్పుడు కేసులు పెట్టి... జగన్‌కు సహకరించి న వారితో పాటు... నీతిమాలిన తనంతో దుష్ప్రచారం చేస్తున్నవారంతా తగిన మూల్యం చెల్లించుకుంటారు. జగన్ రెడ్డి ఈ నాలుగేళ్లలో సాగించిన ఇసుక, మద్యం, ఖనిజాలదోపిడీతో పాటు.. బటన్ నొక్కుడు పేరుతో బొక్కిందంతా చంద్రబాబు ఉగ్గుపాలతో సహా కక్కిస్తారు. ప్రజలసొమ్ము.. రాష్ట్ర సంపద కొట్టేసి ఏపీతో పాటు.. ఇతర రాష్ట్రాలు, విదేశాల్లో జగన్ రెడ్డి దాచిన అవినీతి సొమ్ము అణాపైసలతో రప్పించి, అవినీతిపరుడిని కటకటాల పాలు చేస్తారని ఆనంద్ సూర్య తేల్చిచెప్పారు.

### ఐఆర్ఆర్ అలైన్‌మెంట్‌లో రూ. 7 కోట్ల నా సొంత భూమి కూడా పోయింది

# నేను అవినీతి చేస్తానా: నారాయణ

- రాజకీయ కక్షతోనే చంద్రబాబు అరెస్ట్
- రోజుకో కేసుతో బురదజల్లడమే వైసీపీ విధానం
- న్యాయస్థానాల్లో న్యాయం జరుగుతుంది
- రాష్ట్రంలో ఏ వర్గమూ సంతోషంగా లేదు
- ఎంఎస్ స్వామినాథన్ మృతి ఎంతో బాధించిందని చంద్రబాబు అన్నారు
- భువనేశ్వరి, బ్రాహ్మణితో కలిసి ములాఖత్‌లో చంద్రబాబును కలిసిన నారాయణ



రాజమహేంద్రవరం చైతన్యరథం: అరు నెలల్లో ఎన్నికలు పెట్టుకుని టీడీపీ అధినేత చంద్రబాబును అరెస్టు చేయడం రాజకీయ కక్షే..దీనికి వైసీపీ కి ప్రజలే త్వరలో బుద్ధి చెప్తారు అని మాజీ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్) అలైన్‌మెంట్ ప్లానింగ్‌లో రూ.7కోట్ల రూపాయల విలువైన తన భూమి కూడా పోయింద న్నారు. వ్యవసాయరంగానికి ఎంతో సేవ చేసిన ఎంఎస్ స్వామినాథన్ మృతి ఎంతో బాధించిందని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారని తెలిపారు. స్వామినాథన్ వ్యవసాయ రంగానికి, దేశానికి చేసిన సేవలను చంద్రబాబు స్మరించుకున్నారని పేర్కొన్నారు. స్వామినాథన్ కుటుంబానికి తన సంతాపం తెలియ జేయాలని చంద్రబాబు కోరారన్నారు. రాజమహేంద్ర వరంలోని సెంట్రల్ జైలులో భువనేశ్వరి, బ్రాహ్మణితో కలసి నారాయణ శుక్రవారం చంద్రబాబునాయుడుతో ములాఖత్ అయ్యారు. అనంతరం నారాయణ మీడియాతో మాట్లాడుతూ అక్రమంగా అరెస్టయి జైల్లో ఉన్నా చంద్రబాబు ఆలోచన మొత్తం రాష్ట్రం, ప్రజలే అని చెప్పారు. చంద్రబాబు అక్రమ కేసుతో జైల్లో ఉండడం బాధాకరమైనా...జైలులో చంద్రబాబు చాలా మనోధైర్యంగా ఉన్నారు. తనకు అండగా నిలుస్తున్న ప్రజలకు, మద్దతు తెలిపిన అన్ని పార్టీలకు ధన్యవా దాలు చెప్పాలని, అధికార పార్టీ చేసే అక్రమాలు, దౌర్జన్యాలను ప్రశ్నించాలని చంద్రబాబు చెప్పారన్నారు.

**ఇది మా మొదటి విజయం**

ఇంకా నారాయణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు మద్దతు తెలిపేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారన్నారు. చంద్రబాబు పర్యటనకు రాష్ట్రం లో వస్తున్న ప్రజా స్పందన చూసే చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని నారాయణ అన్నారు. రింగ్ రోడ్డు అంశంలో లోకేష్ పైనా కేసు పెట్టారు..దీనిపై 41ఏ నోటీసులు ఇస్తామని హైకోర్టుకు ఏజీ తెలిపారు..ఇది మా మొదటి విజయం. రాష్ట్రంలో వైసీపీ ఏం చేస్తోందో ప్రజలందరికీ తెలుసు. టీడీపీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి వైసీపీ ఓర్చుకోలేక పోతోందని...అందుకే కేసులు, అరెస్ట్ లకు తెర లేపిందని నారాయణ అన్నారు. అయినా పార్టీకి రెండింతల బలం పెరుగుతోంది. రాష్ట్రంలో ఏ వర్గమూ సంతోషంగా లేదు. రైతులు, ఉద్యోగులు, కూలీలు, యువత అందరూ ఇబ్బంది పడుతున్నారు. ఈదుర్గల్లులో 40 సెంట్ల భూమిని నేను 2001లో కొన్నాను. ఇన్నర్ రింగ్ అలైన్ మెంట్ ప్లానింగ్ లో ఆ భూమి పోయింది. ఆ భూమి పోయిందని సీఆర్డీఏ అధికారులే మాకు సమాచారం ఇచ్చారు. రూ.7 కోట్ల విలువ చేసే నా భూమి పోతే..నేనెలా ఇన్నర్ రింగ్ రోడ్డులో అవినీతికి పాల్పడతాను.? ఆరోపణలు చేసినంత మాత్రాన అవి నిజం అయిపోవు. మా బంధువులు కొన్న భూములు కూడా ఇన్నర్ రింగ్ రోడ్డుకు 7 కి.మీ దూరంలో ఉన్నాయి. వైసీపీకి సాక్షి పత్రిక ఉందని బురదజల్లడమే తెలుసు. మాకు న్యాయస్థానాల్లో న్యాయం జరుగుతుందని నమ్ముతున్నా. టీడీపీ-జనసేన పొత్తుపైనా త్వరలో కమిటీ నియామకం అవుతుంది..కమిటీ నిర్ణయాల ప్రకారం ప్రకారం ముందుకు వెళ్తాం. చంద్రబాబు జైల్లో ఉండాల్సిన వ్యక్తి కాదు..అయినా తప్పలేదు." అని నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.

### డ్రైవర్లకు ఇచ్చేది గోరంత..

# జగన్‌రెడ్డి దోచుకునేది కొండంత!

- ఇచ్చినదానికి పదింతలకు పైగా కొట్టేయడం దోపిడీయో.. సంక్షేమమో జగన్ రెడ్డే చెప్పాలి
- డ్రైవర్లను ఆదుకోవడమంటే .. తప్పుడు కేసులతో చంద్రబాబుని జైలుకు పంపినంత తేలిక కాదు
- వాహనమిత్రపై టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు విమర్శలు



అమరావతి చైతన్యరథం: ప్రతిపక్షనేతగా ఊరూరా తిరిగినప్పుడు డ్రైవర్లుగా బతికే ప్రతి ఒక్కరికీ ఏటా రూ.10వేల ఆర్థిక సాయం చేస్తానని చెప్పి.. మాయమాటలతో వారిని నమ్మించి, వారి కుటుంబాల ఓట్లు దండుకున్న జగన్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక, వాహనమిత్ర పథకం పేరుతో వాహనాలపై ఆధారపడి జీవించే వారి నోట్లో మట్టి కొట్టాడని టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు విమర్శించారు. రాష్ట్రంలో దాదాపు 10లక్షల మందికి పైగా డ్రైవింగ్ ను నమ్ముకొని జీవిస్తుంటే, కేవలం 20శాతం మందికే అరకొరగా సాయం చేయడం మోసానికి మారుపేరైన ఈ ముఖ్యమంత్రికే సాధ్య మైందని దుయ్యబట్టారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ ప్రతిపక్షనేతగా ఒకటి చెప్పడం.. ముఖ్యమంత్రి అయ్యాక మరోటి చేయడం.. అంతి మంగా తనను, తన హామీలు నమ్మినవారిని నిలువునా ముంచేయడం జగన్ రెడ్డి పచ్చిమోసానికి నిదర్శనమని విమర్శించారు. వాహనమిత్ర పేరుతో కొద్దిమంది డ్రైవర్లకు అరకొరగా సంవత్సరానికి రూ.270 కోట్లు ఇచ్చి... ప్రచారానికి మాత్రం తన అవినీతి పత్రిక అయిన సాక్షికి, సాక్షి ఛానల్‌కు మాత్రం ఏటా రూ.500 నుంచి రూ.600కోట్ల వరకు జగన్ దోచిపెడుతున్నాడు. రాష్ట్రంలో ఉన్న డ్రైవర్లలో కేవలం 20శాతం మందికి తూతూమంత్రంగా సాయం చేసి, మొత్తం డ్రైవర్ల కుటుంబాలను ఉద్ధరిస్తున్నట్టు జగన్ చెప్పడం హాస్యాస్పదం. గతంలో లీటర్ డీజిల్ రూ.65లు ఉంటే, జగన్ ముఖ్యమంత్రి అయ్యాక అది రూ.100కి చేరింది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా డీజిల్, పెట్రోల్ ధరలు ఈ ముఖ్యమంత్రి పెంచాడు. ఒక్కో డ్రైవర్ సరాసరిన రోజుకి 5 నుంచి 6 లీటర్ల డీజిల్ వినియోగిస్తాడు. ఆ లెక్కన ఒక్కో డ్రైవర్ నుంచి జగన్ రెడ్డి రోజుకి రూ.210ల వరకు కొట్టేస్తున్నాడు. ఆ విధంగా నెలకు రూ.6,300లు.. సంవత్సరానికి రూ.75వేల వరకు కాజేస్తున్నాడు. అలానే డ్రైవింగ్ చేసేవారిలో ఎక్కువమంది మద్యానికి అలవాటు పడినవారే. నాసిరకం మద్యం విక్రయిస్తూ డ్రైవర్ల బలహీనతను సొమ్ము చేసుకుంటున్న జగన్ రెడ్డి, ఒక్కో డ్రైవర్ నుంచి సరాసరిన సంవత్సరానికి రూ.32వేలు లాక్కుంటున్నాడు. ఇవి కాకుండా అదనంగా ప్రభుత్వం పేరుతో వాహనాలపై వేసే పన్నులు.. ఇతర మార్గాల్లో డ్రైవర్ల నుంచి చేసే వసూళ్లు అదనం. గతంలో డ్రైవర్లు ఏవైనా చిన్నచిన్న పొరపాట్లు (సిగ్నల్ జంపింగ్.. ఓవర్ లోడ్ లాంటివి) చేస్తే వారి వాహనాలపై వేసే అపరాధ రుసుము కేవలం రూ.130లు మాత్రమే ఉండేది. జగన్ రెడ్డి ఆ ఫైన్‌ను కూడా ఏకంగా ఒకేసారి రూ.1030కి పెంచాడు. ఏ డ్రైవర్‌కి అయినా ఇలా పడే ఫైన్ల మొత్తం నెలకు వచ్చేసరికి తక్కువలో తక్కువగా రూ.5 నుంచి రూ.6వేల వరకు ఉంటోంది. ఈ లెక్కన సంవత్సరానికి ఒక్క ఫైన్లకే డ్రైవర్లు దాదాపు రూ.50 నుంచి రూ.60వేల వరకు కట్టాల్సిన దుస్థితి. ఇంత మొత్తంలో డ్రైవర్లపై ఫైన్లు వేస్తున్న ఈ ముఖ్యమంత్రి ఇంకా డ్రైవర్లను... వారి జీవితాలను మార్చేశానని నిస్సిగ్గుగా అబద్ధాలాడుతున్నాడు. ఈ ముఖ్యమంత్రి వాహనమిత్ర పేరుతో కేవలం కొద్దిమంది డ్రైవర్లకు ఇస్తున్నది ఒక్కొక్క రికి సంవత్సరానికి రూ.10వేలు అయితే... డీజిల్ ధరల పెంపు, మద్యం ద్వారా.. పెంచిన ఫైన్లద్వారా సంవత్సరానికి అందరి డ్రైవర్ల దగ్గర లక్షా 60వేల వరకు కొట్టేస్తున్నాడు. ఇదీ జగన్ రెడ్డి వాహన మిత్ర పథకం అమలు.

చంద్రబాబునాయుడి ప్రభుత్వంలో డ్రైవర్లకు ఎలాంటి ఇబ్బందులు లేవు. ఆటో డ్రైవర్లకు త్రైమాసిక పన్ను లేకుండా దాన్ని పూర్తిగా ఎత్తేసిన చంద్రబాబు, వారి కుటుంబాలకు ఇన్సూరెన్స్ సౌకర్యం ప్రభుత్వం తరుపునే కల్పించారు. చంద్రన్న బీమా ద్వారా డ్రైవర్ల కుటుంబాలకు అండగా నిలిచిన దేవుడు చంద్రబాబు నాయుడు. డీజిల్ ధరలు తక్కువగా ఉండేవి.. ఫైన్లు తక్కువ... ఇతరత్రా ట్యాక్సులు తక్కువ.. ప్రయాణీకుల ద్వారా వచ్చేఆదాయం ఎక్కువగా ఉండేది. డ్రైవర్లు అన్న క్యాంటీన్లలో ఆకలి తీర్చుకునే వారు. దాంతో వారికి పొట్టకూటి కోసం ఎక్కువగా ఖర్చుపెట్టాల్సిన పని ఉండేదికాదు... టీడీపీ ప్రభుత్వంలో పోలీసుల వేధింపులు లేవు. వాహనాలు నడుపుకొని జీవించే ప్రతి ఒక్కరికీ రోజుకు తక్కువలో తక్కువగా రూ. 800ల నుంచి రూ.1000వరకు మిగిలేవి.

కానీ జగన్ రెడ్డి వచ్చాక పరిస్థితి మొత్తం తలకిందులైందని రవాణాశాఖ అధికారులు.. పోలీసుల దెబ్బకు వాహనాలు నడపలేని స్థితికి వచ్చామని బహిరంగంగానే వాపోతు న్నారు. సంపాదించే దానికంటే సర్కారు దోపిడీకి చెల్లించేదే ఎక్కువైందని బోరుమంటున్నారు. దానికి తోడు రాష్ట్రంలో రోడ్లన్నీ గుంతలమయం కావడంతో వాహనాల మరమ్మతులకు డ్రైవర్లు వేలరూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితి. జగన్ రెడ్డి పాదం దెబ్బతో కార్మిక లోకం మొత్తం కన్నీళ్లపాలైంది. కార్మికులతోపాటు అన్ని వర్గాల వారిని అధోగతి పాలు చేసిన గొప్ప పాదం... జగన్ రెడ్డి ఐరన్ లెగ్. డ్రైవర్ల ను ఆదుకోవడం అంటే ప్రతిపక్ష నేతను తప్పుడులకేసులతో అరెస్ట్ చేసి, జైల్లో పెట్టినంత తేలికకాదని జగన్ గ్రహించాలి. 100లో 20మందికి పదివేలిచ్చి, వందమంది నుంచి పదింతలు కొట్టేయడాన్ని దోపిడీ అంటారో సంక్షేమమంటారో జగన్ రెడ్డే చెప్పాలి. ఎన్నికలకు ముందు ముద్దులు పెట్టి, మాయమాటలు చెప్పి అన్నివర్గాల వారిని నమ్మించి ఓట్లు కొల్లగొట్టిన జగన్ కు, ఎప్పుడు బుద్ధిచెబుదామా అని ప్రజలతో పాటు కార్మికులు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారని రఘురామ రాజు స్పష్టంచేశారు.

# జగన్ వంటి ఆర్థిక నేరస్థులకే అచ్చేదిన్!

2014 ఎన్నికల్లో నాకు అధికారం ఇస్తే అచ్చేదిన్ మంచిరోజులు వస్తాయనే నినాదంతో నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్రలో బిజెపి అధికారంలోకి వచ్చింది.ప్రధాని మోడీ ఇచ్చిన అచ్చేదిన్ హామీ మంచిరోజులు జగన్ వంటి ఆర్థిక నేరస్థులకే తప్ప ప్రజలకు ఎవ్వరికి మంచిరోజులు రాలేదని ప్రజలే అంటున్నారు. కాంగ్రెస్ కన్నా తాము విలక్షణ మైన రాజకీయ పక్షంగా ప్రచారం చేసి అధికారంలోకి వచ్చాక మోదీ కాంగ్రెస్ కంటే ఎక్కువగా మురికి రాజకీయాల్లో మునుగు తేలుతున్నారు.నీతులు మాటున రోత రాజకీయాలు చేస్తున్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నిజాయితీ పరుడే కావచ్చు కానీ ఆర్థిక నేరగాళ్లను అక్కున చేర్చుకొని నీకిది,నాకిది తరహా అనైతిక సంస్కృతికి కొమ్ముకాయడం సమర్ధనీయమా? అవినీతిని,ఆర్థిక నేరగాళ్లను నిర్మూలించడం.ఆర్థిక నేరాల కేసులను సత్వర విచారణ జరిపి ఏడాదిలోగా తీర్పు వెలువరించాలని కోరతానని 2014 ఎన్నికల ప్రచార సభల్లో చెప్పింది ఏమిటి. అధికారంలోకి వచ్చాక చేస్తుంది ఏమిటి? ఒక పక్కన అవినీతి రహిత భారతాన్ని రూపొందిస్తామంటూనే మరో పక్కన అవినీతి పరులను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకొంటున్నది నిజం కాదా? ఆర్థిక నేరగాళ్లకు వత్తాసు పలకడం అంటే అవినీతిని ప్రోత్సాహించడం కాదా?ఆర్థిక నేరగాళ్లనుండి దేశాన్ని విముక్తి చెయ్యడానికి తాను ఇచ్చిన మాటకు కట్టుబడి అందుకు తీసుకొన్న చర్యలేమిటి? రాజకీయ అవసరాలకోసం ఆర్థిక నేరస్తులకు కొమ్ము కాయడం అంటే అవినీతి పరులకు కొమ్ము కాయడం కాదా?ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ కు,కమలనాధులకు తేడా ఏముంది? అవినీతి రహిత పాలన ,ఉత్తమ పాలన అని పెద్ద ,పెద్ద డైలాగులు వినిపించారు. అవినీతి ఆర్థిక నేరగాళ్ల నిర్మూలన పై ఆచరణకు నోచుకోని ఆదర్శాలతో,మోసపూరిత ప్రసంగాలతో అధికారంలోకి వచ్చిన మోడీ ఆర్థిక నేరగాళ్ల కేసుల పై తీసుకొన్న చర్యలు మాత్రం ఏమి లేవు.

2014 ఎన్నికల్లో మీకు స్వర్ణాంధ్రా కావాలా,స్కామాంధ్రా కావాలా అంటూ ఆంధ్రప్రదేశ్ ప్రజల్ని ప్రశ్నించిన నరేంద్ర మోడీ నేడు స్కాములకు పాల్పడిన పార్టీని, దేశంలో అత్యంత ఆర్థిక నేరస్థుడను ఎందుకు వెనకేసుకొస్తున్నారో, వారిపై వున్న కేసులు ఎళ్ల తరబడి విచారణ ఎందుకు కొనసాగుతున్నాయో,అటువంటి వారికి మోదీ ఎందుకు అండగా నిలుస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పగలరా?గత పదేళ్లు ఆర్థిక నేరగాళ్ల భారిన పడి భారతదేశం పెద్ద ఎత్తున దోపిడికి గురైందని గుండెలు బాదుకొన్న మోడీ అధికారంలో వచ్చి ఇష్టానుసారం అవినీతికి పాల్పడి, జాతి సంపదను దోచుకున్న వారిపై తీసుకొన్న చర్యలేమిటి? అవినీతిపరుల కేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులను పెట్టి ఏడాది లోపు విచారణ పూర్తి చేయించి అవినీతి పరులు, చట్టసభలో వుండాలో, జైళ్ళలో ఉండాలో తేలుస్తామని హామీ ఇచ్చి పదేళ్లు అవుతుంది.కాంగ్రెస్ పార్టీ అన్నా అవినీతి పరులను జైళ్లకు పంపింది.బిజెపి ఒక్క అవినీతి పరుడిని అయినా జైలుకు పంపారా? అధికారంలో ఉంటే, ఒక మాట, ప్రతిపక్షంలో ఉంటే మరొకటి మాట్లాడుతున్నారని ప్రజలే అంటున్నారు.అధికారాన్ని అడ్డం పెట్టుకొని అంతులేని అక్రమ సంపాదన పోగేసుకొన్న జగన్ రెడ్డికి కేంద్రం అండగానిలవడం ఏమిటి? సీబీఐ నిగ్గుతేల్చిన రూ 43 వేల దోపిడీ కేసులో పదేళ్లుగా కేవలం బెయిల్ పై వున్న వ్యక్తి నాలుగున్నరేళ్లుగా కోర్టులకు వెళ్లకుండా తప్పించుకు తిరుగుతూ రాష్ట్రాన్ని పాలిస్తుంటే ఏ తప్పు చెయ్యని 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా వున్నా చంద్రబాబుని ఎటువంటి ఆధారాలు లేకుండా,ఎఫ్ ఐ అర్ లో పేరు లేకుండా అర్ధరాత్రి ఎటువంటి నోటీస్ ఇవ్వకుండా అక్రమంగా నిర్బంధించి జైలులో పెట్టడం న్యాయమా? మోడీ గారు. చంద్రబాబు అరెస్టు పై సమాధానం చెప్పే ధైర్యం ఉందా మోడీ గారు?మీకు తెలియకుండా చంద్రబాబు అరెస్టు జరిగిందా?చంద్రబాబు బిజెపికి చేసిన ద్రోహం ఏమిటి? కేంద్రం రాష్ట్రానికి ఇచ్చిన హామీలు నెరవేర్చమని చంద్రబాబు గట్టిగా అడగడమే చంద్రబాబు చేసిన నేరమా? ఆయన పై ఎందుకు అంత అక్కసు?ఎందుకు అంత విషం?విద్వేషం?

జనం సొమ్ముతో అవినీతి సామ్రాజ్యాలు నిర్మించుకున్న ఆర్థిక నేరస్థుడు కేసులు ఏళ్ళు గడుస్తున్నా అతి,గతి ఉండటం లేదు. ఆర్థిక నేరగాడు గా పేరు మోసిన జగన్ పలు కేసుల్లో నిందితుడుగా న్యాయస్థానాల చుట్టూ తిరిగిన ఆయన పరిపాలకుడుగా,ప్రజాధనానికి రక్షకులుగా బాధ్యతలు నిర్వర్తించడం భారతావని లోనే సాధ్యం. వాయిదాల పై వాయిదాలు వేస్తూ ఏళ్లకు,ఏళ్ళు కొనసాగుతున్న విచారణలు అధికార పక్షాల కనుసన్నల్లో, దమ్ములేని దర్యాప్తు సంస్థలు,కేంద్రం వేసే పిల్లి మొగ్గలువల్లనే అవినీతి సామ్రాట్ ల ఆటలు యథేచ్చగా సాగుతున్నాయి అనడం లో సందేహం లేదు .ఆర్థిక నేరస్థుల అంతుచూడటం ఏమో మోడీ పాలనలో ఆర్థిక నేరస్థులు అపూర్వ వైభవంతో వెలిగిపోతున్నారు. నేరస్థుల నేర తీవ్రత కళ్ళకు కదుతున్నా ఆర్థిక నేరస్థుల కేసులపై విచారణ పూర్తికావడానికి,తీర్పు రావడానికి ఏళ్లకు ఏళ్ళు పట్టడం ఏమిటి?.చట్టం ముందు అందరు సమానమే అని చెప్పుకోవడానికే తప్ప ఆచరణలో ఎక్కడ అమలు అవుతుంది?జగత్ జెంత్రీ,జగత్ కంత్రీ ల అవినీతి కేసులు ఎన్నేళ్లకు తెములుతాయో చెప్పగల నాథుడు లేడు. న్యాయస్థానాల అదేశాల మేరకు విచారణ జరుగుతున్న కేసుల్లో కూడా సత్వరం దోషులకు శిక్షలు పడతాయనుకొనే వీలులేకుండా పోయింది. ప్రభుత్వ సహకారంతో వేలకోట్ల ప్రజాధనాన్ని లూటీ చేసిన వారిపై విచారణ జరిగే తీరు ఇదేనా? టన్నులు కొద్దీ పత్రాలు సాక్షాధారాలు గా నిలుస్తున్నా,పదులుకొద్దీ చార్జి షీట్లు కళ్ళకు కదుతున్నా,దాదాపు రూ 43 వేలకోట్లు ప్రజాధనం లూటీ జరిగిందని సీబీఐ ప్రాధమిక నివేదిక నిగ్గు తేల్చినా కేసుల విచారణ నత్తనడక నడవడంలో ఔచిత్యం ఏమిటి? ఇంతటి తీవ్రమైన కేసుల విచారణలో మరో సామాన్యుడు వుంటే కేసు విచారణ ఇలానే సాగేదా ? వేలకోట్ల ప్రజాధనం దోపిడీ చేసిన వారి పట్ల కేంద్రప్రభుత్వం, సీబీఐ ఉదాసీనంగా వ్యవహరించడంలో అంతర్యం ఏమిటి?మేం అధికారంలోకి రాగానే రాజకీయ నాయకులపై వున్న అవినీతి కేసుల లెక్క తేలుస్తాం,విచారణ వేగంగా పూర్తిచేసి రాజకీయాలను ప్రక్షాళన చేస్తామని 10 ఏళ్ళు దాటింది. మోడీ అధికారంలోకి వచ్చి ఆర్థిక నేరస్థుల పై ఈగైనా వాలక పోగా ఆయన పాలన లో ఆర్థిక నేరస్థులు అపూర్వ వైభవంతో వెలిగిపోతున్నారు. అధికారంలోకి వస్తే ఆర్థిక నేరస్థుల అంతు చూస్తానని ఇచ్చిన హామీ కూడా నేతి బీర చందమైంది.ఆర్థిక నేరస్థులను సహించేది లేదన్న మోడీ విస్పష్ట హెచ్చరిక పసలేనిదిగా మిగిలి పోయింది. భవిష్యత్ లో జగన్ చేసిన తరహాలో అవినీతి జరగకుండా నిరోదించాలి అంటే కేంద్ర ప్రభుత్వం భాధ్యతగా,కటినంగా వ్యవహరించాల్సిన అవసరం లేదా? రాష్ట్రాన్ని దోచిన నేరస్థుడు బెయిల్ పై బయటికి రావడమే ఒక వింత అయితే,రాజ్యం ఏలడం మరొక వింత కాదా మోడీ గారు.

తండ్రి తంత్రాన్ని,కొడుకు కుతంత్రాన్ని,ముడుపుల తతంగాన్ని కళ్ళకు కట్టే చిత్ర,విచిత్ర మైన అంశాలను ఎన్నింటినో వెలికి తీసి 11 చార్జి షీట్లు వేసింది సీబీఐ నే, ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ఈడీ 6 చార్జి షీట్లు వేసింది. ప్రాధమిక విచారణలో రూ 43 వేల కోట్లు ప్రజాధనం దోపిడి అయినట్లు నిగ్గు తేల్చింది సీబీఐనే, వేలకోట్ల అస్తులు జప్తు చేసింది సీబీఐ నే. మొదట్లో జగన్ వంటి ఆర్థిక నేరగాళ్ల కు బెయిల్ ఇస్తే దోపిడీకి లైసెన్సు ఇచ్చినట్లేనని సర్వోన్నత న్యాయస్థానికి చెప్పింది సీబీఐనే, ఇన్ని కోణాలున్నఇలాంటి కేసును నేను చూడటం నా సర్వీసులో మొదటి సారి అని మాజీ సీబీఐ డైరెక్టర్ ఏపిసింగ్ వ్యాఖ్యానించారు.ఇంత తక్కువ సమయంలో ఇన్ని వేలకోట్లు ఎలా సంపాదించారు అని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు ప్రశ్నించారు. జనాన్ని కొట్టి జగన్ కి దోచి పెట్టడమే లక్ష్యంగా సాగిన వైఎస్ పరిపాలన నిలువెల్లా అవినీతి మయం అని కాగ్ నివేదికలు అద్దం పట్టాయి. అయినా కేసు విచారణ ఎందుకు వేగంగా జరగడం లేదు? సంవత్సరాలు గడచి పోతున్నా జగన్ పై నమోదు అయిన కేసులకు అతీగతీ లేదు. ప్రతి శుక్రవారం కోర్టుకు రావాలన్న సిబిఐ కోర్టు ఆదేశాలను కూడా ధిక్కరించి నాలుగున్నరేళ్లుగా సాకులు చెబుతూ తప్పించుకొంటున్నా దర్యాప్తు సంస్థ చోద్యం చూస్తుంది. అదే ఒక సామాన్యుడు వాయిదాలకు కూడా రాకుండా సాకులు చెప్పి తప్పించుకొంటే ఇవే న్యాయస్థానాలు వదిలేస్తాయా?న్యాయస్థానాలు అందరిని సమానంగా చూడాల్సిన బాధ్యత లేదా? జగన్ ఆర్థిక నేరాలకు సంభందించి అతని అఫిడవిట్ అద్దం పదుతుంది. సీబీఐ,ఈ డీ 17 చార్జి షీట్లలో 31 కేసులు ఆయన నేరచరిత్రే. 47 పేజీల అఫిడవిట్ లో 18 పేజీలు ఆర్థికనేరాలే. 108 వ్యక్తులు,100 కు పైగా కంపెనీలు ,నలుగురు మంత్రులు,10 మంది ఐ ఏ ఎస్ అధికారులు,5 గురు ఉన్నతాధికారుల గూడు పుఠాణీతో జరిగిన దేశం లోనే అతి పెద్ద కుంభకోణం ఇది. జగన్ అవినీతి కేసుల పై దేశ,విదేశాల్లో చర్చోప చర్చలు జరిగాయి.

జగన్ పై కేసులు మొదలై కూడా 12 ఏళ్ళు దాటింది అయినా విచారణ వేగవంతం కాకపోవడం కారణం జగన్ కేంద్రప్రభుత్వ అడుగులకు మడుగులొత్తడమే.జేబు దొంగలను జైలు లో పెడుతున్నారు తప్ప వేలకోట్లు ప్రజాధనం దోచిన వారికి ఏళ్ళు గడుస్తున్నామాత్రం శిక్షలు పడటం లేదు. జగన్ అవినీతి చీకటి కోణాలను ఏకరువు పెట్టి జగన్ అవినీతి కేసులు నిగ్గు తేల్చాల్సిన భాధ్యత కేంద్రానికి కానీ,సీబీఐ కి లేదా? జగన్ కేసుల విచారణ ఇంకేన్నేళ్లు కొనసాగిస్తారు? సహనిందితులు ఒకరి తరువాత ఒకరు డీఛార్జి పిటీషన్లు వేసి విచారణ అడ్డుకొంటున్నారు. ఇటువంటి భయంకరమైన ఆర్థిక నేరస్థుల కేసుల విచారణ సాధ్యమైనంత త్వరగా ముగిస్తేనే న్యాయ వ్యవస్థ పై నమ్మకం పెరుగుతుంది. ఎళ్ల తరబడి కేసుల విచారణను జాప్యం చెయ్యడంతో న్యాయ వ్యవస్థల పై ప్రజల్లో నమ్మకం పోతుంది? విచారణ ఎంత జాప్యం అయితే సాక్షులను అంత ప్రభావితం చెయ్యడానికి అవకాశాలుంటాయి. ఆర్థిక నేరస్థుల అంతు చూసే బలం,చేవ,ధైర్యం,సమర్ధత వుండి కూడా కేంద్ర ప్రభుత్వం పిల్లి మొగ్గలు వెయ్యడం వల్లనే అవినీతి సామ్రాట్లు అందలం ఎక్కుతున్నారు. రాజకీయ అవసరాలకోసం జగన్ పై ఈగ వాలకుండా కేంద్ర ప్రభుత్వ పెద్దలు కూడా గుట్టుగానే కాచుకొంటున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. అక్రమార్కులు పట్ల కఠినాతి కఠినంగా ఉండవలసిన వారు. అక్రమార్కులకు అండగా నిలవడం అనాలోచితం,అనాగరికం. దక్షిణాది రాష్ట్రాల్లో బిజెపి కి అత్యంత అప్త మిత్రుడుగా జగన్ వ్యవహరించడంతో కేంద్రం అండగా నిలుస్తున్నదన్న వార్తలు వస్తున్నాయి. తప్పు చేస్తే దేశాక్షుదు నే బోనెక్కించ గల స్థాయిలో అమెరికాలో ప్రాసిక్యూషన్ వ్యవస్థ రాణిస్తుంటే,అదే భారత్ లో రాజకీయ అవసరాలకోసం ఆర్థిక నేరస్థుల పట్ల చట్టం,చుట్టం గా మారుతుంది. ప్రధాని మోడీ చెప్పిన అచ్చేదిన్ జగన్ వంటి ఆర్థిక నేరస్థులకే తప్ప ప్రజలకు మంచిరోజులు రాలేదు అంటున్నారు ప్రజలు.

## జగన్ నాటకాల్లో సొంతపార్టీ నేతలు కూడా సమిధలే !

- వైఫల్యాల్ని ఎమ్మెల్యేల మీద నెట్టి బలి పశువుల్ని చేసే కుట్ర
- చిలకలూరిపేటలో 17వ రోజు కొనసాగిన టీడీపీ నిరాహార దీక్షలు



చిలకలూరిపేట (చైతన్యరథం) : సీఎం జగన్ కుట్ర ల్లో చివరకు తన సొంతపార్టీ ప్రజాప్రతినిధులను కూడా వదిలిపెట్టడం లేదని, జగన్ నాటకాల్లో సొంత పార్టీ నేతలు కూడా సమిధలేనని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. కొన్ని రోజులుగా కొందరు ఎమ్మెల్యేలకు టిక్కెట్లు దక్కకపోవచ్చు అన్న ప్రకటనలు, లీకులు కూడా అందులో భాగమే కావొచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. నాలుగున్నరేళ్లుగా హింసించే రాజు 23వ పులకేశిని మించినరీతిలో రాష్ట్ర ప్రజల్ని వేధించుకుతింటున్న జగన్ ఇప్పుడు ఆ నిర్వాకాలకు సొంత పార్టీ ఎమ్మెల్యేలనే బూచిగా చూపి తప్పించు కోవాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. ముందే నిర్ణయించుకున్న ఈ పథకంలో సర్వేలు, ప్రజాభిప్రాయ సేకరణ మేరకే అన్నది పై పైకి చెబుతున్నదే తప్ప అసలు విషయంలో ఏమిటో వారి పార్టీలో సీనియర్లకు కూడా తెలుసన్నారు. చిలకలూరిపేటలో తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 17వ రోజు కొనసాగాయి. చేతికి సంకెళ్లతో మాజీమంత్రి ప్రత్తిపాటి, తెదేపా నాయకులు వినూత్నంగా నిరసన తెలిపారు. ఇంకెన్నాళ్లు.. అక్రమ సంకెళ్లు? అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. చంద్రబాబుకు మంచి జరగాలని కోరుతూ పసుమర్రుకు చెందిన మహిళలు గీతా పారాయణం చేశారు. తెదేపా దీక్షలకు మాజీ ఎమ్మెల్సీ ఎ.ఎస్.రామకృష్ణ, గుంటూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు సంఘీభావం తెలిపి దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఏదొక విధంగా వాస్తవాలకు మసిపూసి మారేడుకాయ చేసి చంద్రబాబు, లోకేశ్, నారాయణపై బురద జల్లాలనే కుట్ర కనిపిస్తోందన్నారు. జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని.. సీ ఓటర్ సర్వే వచ్చిన తర్వాత ఆయన నిద్రల్లేని రాత్రులు గడుపుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలను, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయాలనే దురాలోచన స్పష్టంగా కనిపిస్తోందని మండిపడ్డారు. చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి రిమాండ్‌కు పంపించారని.. ఇప్పటికీ ఆధారాలు చూపించలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబును జైలులో బంధించి ఎన్నికలు చేయాలని చూస్తున్నారని.. ఇది పిరికితనంతో చేతకానివారు చేసే పనులని మండిపడ్డారు. ప్రజల్లో ఎగసిపడుతున్న ఆగ్రహ జ్వాలలను పోలీసుల ద్వారా అణచివేయాలని చూస్తున్నారని ఆక్షేపించారు. అమాయకులపై కూడా బైండోవర్, 307 కేసులు పెట్టి వేధిస్తున్నారని విమర్శించారు. లోకేశ్ అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడిగా ఎదిగారని.. దాన్ని తట్టుకోలేకే లేని రింగ్ రోడ్ అంశంలో అక్రమ కేసు పెట్టారని ఆక్షేపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని చంద్రబాబు విడుదలకు ఏమేమి చర్యలు తీసుకోవాలో ఆ విధంగా జగన్ ప్రభుత్వానికి మార్గనిర్దేశం చేయాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు.

టీడీపీ దీక్షలకు సంఘీభావం తెలిపి మాజీ ఎమ్మెల్సీ ఎ.ఎస్.రామకృష్ణ మాట్లాడారు. అందరికీ దిగ్భ్రాంతి కలిగించే విధంగా చంద్రబాబును అరెస్టు చేశారని మండిపడ్డారు. సామాన్యుల నుంచి మేధావుల వరకు అరెస్టును ఖండించారన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా, ఎఫ్ఐఆర్‌లో పేరు కూడా లేకుండా అరెస్టు చేయడం నియంతలకే సాధ్యమవుతుందని ఎద్దేవా చేశారు. చంద్రబాబుకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ లభిస్తోందని.. అక్రమ అరెస్టును ఖండిస్తూ ఎక్కడ చూసినా నిరసనలు, దీక్షలు సాగుతున్నాయని తెలిపారు. జీపీఎస్ బిల్లుతో ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని, ఇది ఉద్యోగ విరమణ తర్వాత ఖాళీ చేతులతో ఇంటికి పంపే బిల్లు అని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ తీసుకొస్తానని చెప్పి జగన్ మాట తప్పారని, మడప తిప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీపీఎస్ పేరుతో ఉద్యోగులను ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శించారు.

### ఏ దురుద్దేశం లేకపోతే పోలింగ్ బూతులను

# సచివాలయానికి మార్చిన వైసీపీ ఎమ్మెల్యే కాసు

- 30 ఏళ్లగా హైస్కూల్ ప్రాంగణంలోనే ఉన్న పోలింగ్ బూత్‌లు
- ఏకపక్షంగా ఎన్నికలు నిర్వహించాలనే దురుద్దేశంతోనే కుట్ర
- వెంటనే కలెక్టర్ స్పందించి బూతులన్ని యధాతథంగా ఉంచాలని కోరిన యరపతినేని శ్రీనివాసరావు

గురజాల (చైతన్యరథం) : సమస్యాత్మక గ్రామమైన పిన్నెల్లిలో గత 30 సంవత్సరాలుగా హైస్కూల్ ప్రాంగణంలో ఉన్న పోలింగ్ బూతులను వైసిపి ఇళ్ల మధ్య కట్టుకున్న సచివాలయానికి మార్చడం వెనుక దురుద్దేశం స్పష్టంగా కనబడుతుందని పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుల్ని, బీసీలను, మైనార్టీల్ని, ఎస్టీలను పోలింగ్‌కి రానివ్వకుండా ఏకపక్షంగా ఎన్నికలు నిర్వహించుకోవాలనే దురుద్దేశంతోనే ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి లెటర్ ఇచ్చి ఈ బూతులను మార్పించడం జరిగిందన్నారు.

పోలింగ్ బూతుల మార్పు అది ఎన్నికల కమిషన్ చెయ్యవలసిన ప్రక్రియ. కానీ ఇక్కడ ఏకపక్షంగా ఎమ్మెల్యే లెటర్ తోనే అధికారులు, గత ఎన్నో సంవత్సరాలుగా, 30 సంవత్సరాలకు పైగా ఉన్న సువిశాలమైన భవనం అది. అక్కడి నుండి మార్చి ఇరుకు భవనాల్లో పెట్టడం వెనుక ఇది చాలా దుర్దేశం వ్యక్తమవుతుందన్నారు.

ఎమ్మెల్యే కి బూతులు ఇక్కడ మార్చి ఇంకో చోట పెట్టమనే అధికారం లేదు. ఎమ్మెల్యే పరిధి కాదు ఇది. కానీ ఇక్కడ లెటర్‌లో పిన్నెల్లి గ్రామంలో ఎక్కడ పెట్టాలో కూడా ఎమ్మెల్యే సూచించాడు. గత నాలుగున్నర సంవత్సరాలుగా తెలుగుదేశం వర్గాల వారు దాదాపు 100 కుటుంబాలకు పైగా దాడుల వల్ల బయట గ్రామాల్లో తలదాచుకుంటున్నారు. ఇప్పటికి కూడా వాళ్లు గ్రామానికి రాలేదు. ఎవరి విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకొని మీరు ఈ బూతులను మార్చారో అధికారులు స్పష్టంగా సమాధానం చెప్పాలన్నారు.



గత నాలుగున్నర సంవత్సరాలుగా గ్రామంలో లేని ఓటర్లను మీరు సంప్రదించారా అని ప్రశ్నించారు. ఈ బూతులు మార్పించే దాంట్లో. సంప్రదించలేదు. ఈ మధ్యనే కోర్టు ఆర్డర్ ఇస్తే, వాళ్లు త్వరలో గ్రామానికి వచ్చే అవకాశం ఉంది. వాళ్లు గ్రామానికి రాకుండా బూతులు మార్చే అధికారం, అంటే ఏకగ్రీవం చేసుకోవాలనే ఉద్దేశమని, పిన్నెల్లిని తెలుగుదేశం పార్టీ అభివృద్ధి చేస్తే, మీరు రావణకాష్టంలాగా మార్చారన్నారు.

వెంటనే జిల్లా కలెక్టర్ దీంట్లో జోక్యం చేసుకొని, ఈ బూతుల్ని యధాతథంగా గత హైస్కూల్లో ఏ విధంగా అయితే బూతులు ఉన్నాయో ఆ బూతులను అక్కడే ఉంచాలి. లేకపోతే ఎన్నికల కమిషన్‌తో ఆ బూతులు అక్కడే ఉండే విధంగా న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. బడుగు బలహీన వర్గాల వారు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా తెలుగుదేశం పార్టీ పోరాడుతుందన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఓటర్స్ వెరిఫికేషన్ లో అధికారులు కూడా నిష్పక్షపాతంగా పని చెయ్యాలి. నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తే, దానికి మీరే బాధ్యులు అవుతారు. మీరు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు వస్తాయన్నారు. ఆరు నెలల్లో ఇంటికి పోయే ఈ ప్రభుత్వాన్ని నమ్ముకుని ఇష్టారాజ్యంగా అధికారులు కూడా పనిచెయ్యొద్దు. అధికారులను కూడా పూర్తిగా బలిపెట్టే పరిస్థితికి కూడా ఈ సైకో ప్రభుత్వం వచ్చింది కాబట్టి, అధికారులు ఇప్పుడైనా విజ్ఞతతో ఆలోచించి చట్ట ప్రకారం నడుచుకోవాలని కోరుతున్నామన్నారు.

## ఎర్నేని నాగేంద్రనాథ్ మృతి రాష్ట్ర రైతాంగానికి తీరనిలోటు

**- సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర నేత ఆళ్ళ వెంకటగోపాలకృష్ణారావు**

కృష్ణా జిల్లా (చైతన్యరథం) : రాష్ట్ర డ్రైనేజీ బోర్డు మాజీ సభ్యులు కృష్ణాజిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఆంధ్ర ప్రదేశ్ రైతాంగ సమాఖ్య అధ్యక్షులు ఎర్నేని నాగేంద్రనాథ్ అనారోగ్యంతో నిన్న కృష్ణాజిల్లా కలిదిండి మండలం కోడూరు గ్రామంలో ఆయన స్వగృహం నందు మరణించగా ఈ రోజు ఉదయం ఆయన భౌతికకాయాన్ని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహ కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్, కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు ఇతర ముఖ్య నాయకులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎర్నేని నాగేంద్రనాథ్ సతీమణి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ విద్యా శాఖ మంత్రి ఎర్నేని సీతాదేవికి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర డ్రైనేజీ బోర్డు సభ్యునిగా, రైతు సమాఖ్య అధ్యక్షునిగా అనేక సాగునీటి సమస్యల మీద పోరాటం చేసి రైతాంగానికి మద్దతుగా నిలిచారని, కృష్ణ డెల్టాలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి, పోలవరం కుడి కాలువ భూసేకరణ సమయంలో రైతులకు నష్టపరిహారం ఇప్పించడంలో విశేషంగా కృషి చేశారని ఆయన మృతి రాష్ట్ర రైతాంగానికి తీరని లోటని అన్నారు.

## ఏపీలో అంబేడ్కర్ రాజ్యాంగం బదులు రాజారెడ్డి రాజ్యాంగం అమలు

**- గుంటూరులో రిలేనిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన బుచ్చిరామ్ ప్రసాద్**



గుంటూరు (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ శ్రేణులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరామ్ ప్రసాద్ పాల్గొని తన సంఘీభావాన్ని తెలియజేశారు. 'బాబుతో నేను' అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. చంద్రబాబు ఆరోగ్యం వుండాలని, ఆయనపై పెట్టిన అక్రమ కేసులను కోర్టులు కొట్టి వేయాలని, రిమాండ్ నుంచి త్వరగా బయటకు రావాలని కోరుతూ నిరసన చేపట్టారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పక్కనపెట్టి. తన సొంత రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఎటువంటి అవినీతి జరగనప్పటికీ వైసీపీ పాలకులు కక్షపూరితంగానే చంద్రబాబుపై కేసు పెట్టి జైలుకు పంపారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడిస్తారని, ఆ తరువాత జగన్మోహన్‌రెడ్డిఅండ్‌కో జైళ్లకు వెళ్లడం ఖాయమని అన్నారు. నీతి నిజాయితీతో 14 ఏళ్లపాటు పాలన సాగించిన చంద్రబాబును వైసీపీ పాలకులు రాజకీయ కక్షతో అన్యాయంగా అరెస్టు చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని పరిస్థితులు మరో స్వాతంత్ర్య ఉద్యమాన్ని తలపిస్తున్నాయి



**- గుంటూరు పశ్చిమలో దివ్యాంగులు, అంగన్వాడీల రిలే నిరాహార దీక్ష**

గుంటూరు (చైతన్యరథం): టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం గుజ్జనగుండ్ల సెంటర్, ఇందిరా గాంధీ బొమ్మ వద్ద దివ్యాంగులు,అంగన్వాడీ మహిళలు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. చిత్తూరు జిల్లాకు చెందిన మైనర్ బాలిక "భవ్య శ్రీ"ని దుర్మార్గులు అతి కిరాతకంగా చంపేయటాన్ని ఖండిస్తూ, దోషులను వెంటనే పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ.... నారా భువనేశ్వరిని ఉద్దేశించి కొడాలి నాని ఉద్దేశించి అవాకులు, చవాకులు పేలుతున్నారని, నాని లాంటి చెత్త వెదవలు నోరు అదుపులో పెట్టుకుంటే మచిందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే మరో స్వాతంత్ర ఉద్యమం తప్పటట్లుగా లేదన్నారు. ఆనాడు స్వేచ్ఛావాయువులు పీలించుకునేందుకు పోరాడితే... ఈనాడు జగన్‌రెడ్డి విముక్తి కోసం టీడీపీ పోరాటం చేయాల్సి వస్తోందన్నారు. రాష్ట్రంలో అరాచకాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, శాంతిభద్రతలు ఎప్పుడో గాలికి వదిలేసిన పోలీసులు జగన్ రెడ్డికి దాసోహమై పనిచేస్తున్నారని అన్నారు.

ఎటువంటి ఆధారాలు లేకుండానే టీడీపీ అధినేత చంద్రబాబును జైల్లో పెట్టారని, ఇది దుర్మార్గమైన చర్య అని అన్నారు. ప్రతిపక్షాల ఉనికే లేకుండా చేసి వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందాలని జగన్ భావిస్తున్నారని... ఎన్ని కుట్రలు చేసినా అక్రమ కేసుల నుంచి చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. అనంతరం చంద్రబాబుపై ఉన్న అక్రమ కేసులు తొలగిపోవాలని కోరుతూ "రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన" ఆధ్వర్యంలో శుక్రవారం కొరిటపాడు కోదండ రామా యలయంలో "శ్రీ మహా గణపతి నవగ్రహ సుదర్శన చండీ మహాయాగం" నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెల మూడి రవీంద్ర, వేమూరి ఆనంద్ సూర్య, మీనాక్షి, కొమ్మినేని కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ కి మారు పేరు జగన్

**- గుంటూరులో హమ్మద్ నసీర్ అహ్మద్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష**

గుంటూరు (చైతన్యరథం): బాబుతో నేను సైతం అంటూ తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మొహ్మద్ నసీర్ అహ్మద్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ బస్‌స్టాండ్ వద్ద నియోజకవర్గ నాయకులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ... దోపిడీకి మారుపేరు జగన్ అని... అలాంటి జగన్ రెడ్డి కుట్రలకు, మోసలకు మారు పేరుగా నిలిచారని అన్నారు. తన తండ్రి శవాన్ని అడ్డుపెట్టుకుని ముఖ్యమంత్రి కావడం కోసం సంతకాలు సేకరణ చేయించిన నీచుడు అని అన్నారు. తన రాజకీయలబ్ది కోసం తల్లిని, చెల్లిని వాడుకుని చివరకు రాష్ట్రం నుంచి తరమి కొట్టారని అన్నారు. తాను ముఖ్యమంత్రి కావడం కోసం కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టడమే కాకుండా... అబద్ధాలు, అసత్యాలతో ప్రజల్ని మోసం చేశారని అన్నారు.ఎటువంటి అధారం లేని కేసులో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన జగన్ ప్రభుత్వం ఈ చర్యతో శునాకానందం పొందుతున్నారని అన్నారు. జగన్ రెడ్డి తన అవినీతి సామ్రాజ్యాన్ని విస్తరించుకునేందుకే ముఖ్యమంత్రి అయ్యారని, ప్రజలపై ఎటువంటి ప్రేమ లేదన్నారు. దోచుకోవడం దాచు కోవడం లక్ష్యంగా జగన్ పరిపాలన నడుస్తోందని, నాలుగున్నరేళ్లలో రాష్ట్రం సర్వనాశనమైందన్నారు. వైసీపీ పాలనలో అరాచకం తప్ప అభివృద్ధి శూన్యమని, 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్పొరేటర్ ముప్పావారపు భారతి, మహంకాలి నర్సింహా రావు, గుడిమెట్ల దయారత్నం ముప్పాశైలజ, గోళ్ళ ప్రభాకర్, వజ్జ లక్ష్మి, చిలక వెంకటేశ్వరావు, బలరాం, జమీర్, రబ్బానీ, సయెద్ అన్వార్, ఎడ్లపాటి రమాదేవి, ఏడుకొం డలు, షేక్. అబ్దుల్లా, షేక్ రఫీ, ఎండీ.అఫ్జాల్,అరవపల్లి శ్రీనివాసరావు,జబి, న్యాయవాది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



# వంద కేసులు పెట్టినా..వెనక్కు తగ్గను: కాలవ

- రాజ్యాంగం ప్రసాదించిన భావ ప్రకటనా స్వేచ్ఛను హరిస్తున్న వైసీపీ సర్కార్
- స్వచ్ఛందంగా మహిళలు నిరసన తెలియజేస్తే కేసులు పెడతారా..? - మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు




**రాయదుర్గం (చైతన్యరథం) :** ప్రతిపక్ష పార్టీల రాజకీయ కార్యక్రమాలను ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచి వేయాలనుకుంటోందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. శుక్రవారం రాయదుర్గంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజ్యాంగం ప్రసాదించిన భావ ప్రకటనా స్వేచ్ఛను, ప్రతిపక్షాలు శాంతి యుతంగా చేస్తున్న నిరసన కార్యక్రమాలను కూడా వైసిపి సర్కార్ అడ్డుకుంటోందన్నారు. గత పది రోజుల్లో తనపై పోలీసులు నాలుగు కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. పోలీసు ఆంక్షల ఉల్లంఘన పేరుతో రాయదుర్గంలో మూడు, అనంతపురంలో ఒక కేసులో తనను ముద్దాయిగా చేర్చడం విడ్డురమన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రాయదుర్గంలో కాగడాల ర్యాలీ చేస్తే కేసు పెట్టారన్నారు. అలాగే చంద్రబాబుకు మద్దతుగా కురుబల సంప్రదాయ పద్దతిలో నిరసన తెలిపితే మరోకేసు నమోదు చేశారన్నారు. వాల్మీకి/బోయలు పెద్ద ఎత్తున శాంతి యుతంగా దీక్ష చేపడితే ఇంకో కేసు పెట్టారన్నారు. వేలాది మంది ప్రజలు, యువ కులు, మహిళలు స్వచ్ఛందంగా అనంతపురం నగరం లో కాగడాల ప్రదర్శన చేస్తే కేసు పెడుతారా అంటూ నిలదీశారు. వరుస కేసులతో తనను వేధించ డానికి వైసీపీ ప్రభుత్వం తెగ ఆరాట పడుతోందని కాలవ విమర్శించారు. మొత్తానికి చట్టవ్యతి రేక శక్తిగా తనపై ముద్ర వేయడానికి వైసీపీ నాయకత్వం సాగిస్తున్న కుట్రలను ప్రజా క్షేత్రంలోనే ఎండగడతానన్నారు. ఇవేకాదు ఇంకా వంద తప్పుడు కేసులు పెట్టినా పోరాటంలో ఒక్క అడుగు కూడా వెనక్కితగ్గే ప్రసక్తే లేదని కాలవ ప్రకటించారు. తనపై నమోదవుతున్న అక్రమ కేసుల వెనుక ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఒత్తిడి, సలహాదారు సజ్జల రామ కృష్ణారెడ్డి ఆదేశాలుంటాయని ఆయన అభిప్రాయ పడ్డారు. ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా వాటన్నింటినీ అధిగమించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని చెప్పారు.

## స్కిల్ ప్రాజెక్టులో స్కామ్ లేదు ఇదిగో సాక్ష్యం



- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు

**విశాఖపట్నం (చైతన్యరథం) :** ప్రభుత్వం విద్యార్థులలో నైపుణ్యం పెంచడం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి 2.13 లక్షల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి, దాదాపు లక్ష మందికి పైగా ఉద్యోగాలు వచ్చేలా చేసిన ప్రాజెక్టులో అవినీతి జరిగిందని కనీసం పెట్టిన సెంటర్స్ కూడా చూడకుండా అన్యాయంగా కేవలం రాజకీయ కక్షతో టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసు పెట్టి అరెస్ట్ చేసారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా వైజాగ్ లోని ఆంధ్రా యూనివర్సిటీలో ఉన్న ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన స్కిల్ ఎక్సెలెన్స్ సెంటర్ను సందర్శించారు.. కళ్లెదుటే సజీవ సాక్ష్యంగా ఎక్సెలెన్స్ సెంటర్ ఉంటే కనీసం చూడకుండా ఆవిధంగా అన్యాయంగా కేసు పెట్టడం ఎంతో దారుణ మని అన్నారు. దీనికి ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదు అని హెచ్చరించారు. శేషుతో పాటు జంగారెడ్డి గూడెం మండల ఎస్సిసెల్ అధికార ప్రతినిధి తాళ్లూరి వెంకటేశ్వరరావు ఉన్నారు.

# నేరస్తులకు నీడ కల్పిస్తున్న జగన్ రెడ్డి

- సజీవ దహనం చేసిన వ్యక్తి డాన్సులేస్తున్నాడు
- బిడ్డను కోల్పోయిన కుటుంబం కన్నీటి సంద్రంలో ఉంది
- బడుగు బలహీన వర్గాలపై ప్రేమ అంటే ఇదేనా జగన్ రెడ్డీ?
-వీరంకి వెంకట గురుమూర్తి



**విజయవాడ (చైతన్యరథం) :** తమ పార్టీ కండువా కప్పుకుంటే చాలు ఎలాంటి నేరం చేసినా ప్రశాంతంగా బతికేయొచ్చు అనే పరిస్థితుల్ని రాష్ట్రంలో జగన్ రెడ్డి కల్పిస్తున్నారని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి జిల్లాపార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. రేపల్లె నియోజకవర్గంలో బీసీ బిడ్డ అమర్నాథ్ గౌడ్‌ను అత్యంత పాశవికంగా హత్య చేసిన పాము వెంకటేశ్వర రెడ్డి బెయిల్‌పై బయటికొచ్చి, మళ్లీ హత్యాయత్నం చేయడం రాష్ట్రంలో జగన్ రెడ్డి మార్క్ పాలనకు నిదర్శనం. ప్రాణాలు తీసిన వెంకటేశ్వర రెడ్డి అతని ముఠా బయటకు రావడమే కాకుండా, అమర్నాథ్ గౌడ్ తల్లిని సభ్యుల్ని బెదిరించడం, అర్ధరాత్రి ఇంట్లోకి వెళ్లి చంపేందుకు ప్రయత్నించడం అత్యంత పాశవికం.

బెయిల్ పై బయటకు వచ్చి గంజాయి మద్యం మత్తులో డాన్స్ లేస్తుంటే, బీసీల మనోభావాలు దెబ్బతినవా జగన్ రెడ్డి? బీసీలు అంటే నీ సామాజిక వర్గానికి చులకన అని మండిపడ్డారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు అంటూ దీర్ఘాలు తీసే జగన్ రెడ్డి రేపల్లె ఘటనలో నేరస్తులపై ఎందుకు చర్యలు తీసుకోలేదో సమాధానం చెప్పాలి. బెయిల్ పై వచ్చి మళ్లీ నేరాలకు పాల్పడుతుంటే ఎందుకు అరెస్టు చేయడంలేదో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. తక్షణమే వారి బెయిల్ రద్దు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బీసీ దళిత బిడ్డలను పట్టపగలు నడిరోడ్డుపై పెట్రోల్ పోసి తగలబెడుతుంటే, ఆ మంటల్లో దళిత బీసీ బిడ్డలు చేసే ఆహాకారాలతో తాడేపల్లి కొంపలో ఉన్న సైకో జగన్ రెడ్డి ఆనందం పొందుతున్నాడని ఎద్దేవా చేశారు. ఇలాంటి సైకో ముఖ్యమంత్రి పేదల పక్షపాతినని డబ్బా కొడుతుంటే విని నమ్మడానికి ప్రజలు అమాయకులు కాదని, మీ మాయమాటలను నమ్మే స్థితిలో లేరని అన్నారు.

# పోలంరెడ్డి దినేష్ రెడ్డి ప్రతీ అడుగు ప్రజలకోసం రెండోవిడత ప్రారంభం

- మేము సైతం బాబు కోసం అంటూ ప్రతీ ఇంట్లో ప్రచారం
- బాబు అక్రమ అరెస్ట్ గురించి ప్రజలకు అవగాహన చేస్తున్న దినేష్ రెడ్డి

**విడవలూరు (చైతన్యరథం):** తన ప్రతీ అడుగు ప్రజలకోసం కార్యక్రమం రెండో విడత విడవలూరు మండలం దండిగుంట, వీరారెడ్డి పాలెం గ్రామాల్లో కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి బాబు అక్రమ అరెస్ట్ గురుంచి ప్రభుత్వ పైశాచిక విధానాలు గురించి కరపత్రాల రూపంలో ప్రజలకు వివరించారు. ప్రతీ ఇంట్లో బాబుని అరెస్ట్ చేసినందుకు బాధపడుతూ వారు అందరూ బాబు కుటుంబ సభ్యులకు టీడీపీకి మేము అండగా ఉంటాం అని చెపుతుంటే బాబు గొప్పతనం అర్థం అవుతుందని తెలిపారు.

అక్రమంగా లోకేష్ బాబుని కూడా అరెస్ట్ చేయడానికి ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఈ కుట్రలకు అరెస్టులకు లోకేష్ భయపడరు అని ధర్మం ఎప్పటికైనా గెలుస్తుందని తెలి పారు. ఎన్ని కుట్రలు చేసినా చంద్ర బాబు అత్యంత తొందరగా బయటకు వస్తారని లోకేష్‌ని ఎవరు ఏమి చేయలేరని రాబోయేది తెలుగు దేశం ప్రభుత్వం కచ్చితంగా దోపిడీ దారుల ను మళ్ళీ జైలుకు పంపడం ఖాయం అని జగన్మోహన్ రెడ్డి పాలన అంతం కాక తప్పదు అని హెచ్చరించారు.



# స్కిల్ డెవలప్మెంట్ కేసు మొత్తం జగన్నాటకమే!



- అభివృద్ధి, సంక్షేమ పథకాలే చంద్రబాబుకు శ్రీరామరక్ష
- ప్రజలదృష్టి మరల్చేందుకే జగన్ తాపత్రయం
- 17 వ రోజు రిలే దీక్షల్లో ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు (చైతన్యరథం) :** తాను చేస్తున్న అవినీతి, దుర్మార్గాల గురించి ప్రజలు నిలదీస్తారన్న భయంతో, వారి దృష్టిని మరల్చేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా స్థానిక పార్టీ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 17వ రోజుకు చేరాయి. కందుకూరు పట్టణం తో పాటు అన్ని మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు దీక్షలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి జగన్ కు, వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

దీక్ష ముగింపు సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 2019 ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి ఏమేమి హామీలు ఇచ్చాడో ఒకసారి గుర్తు చేసుకో వాలన్నారు. కేంద్ర మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానని, ఏడాదిలో పోలవరం పూర్తి చేస్తానని జగన్ హామీ ఇచ్చారని అన్నారు. అలాగే తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో 80 శాతం పూర్తయిన జి ప్లస్ త్రీ ఇళ్లను ఆరు నెలల్లో లబ్ధిదారులకు అప్పగిస్తానని, మద్యపాన నిషేధం చేశాకే ఈసారి ఓట్లు అడుగుతారని, రాజధాని రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని హామీలు గుప్పించారని తెలిపారు.

కానీ ఇవన్నీ చేయలేక, పరిపాలన ఎలా చేయాలో తెలియక జగన్ చతికిలబడ్డారని ఎద్దేవా చేశారు. ఈసారి ఎన్నికల్లో ఓట్ల కోసం వెళ్ళినప్పుడు ప్రజలు ఇవన్నీ అడిగి నిలదీస్తారేమోనన్న భయంతో జగన్ వణికి పోతున్నారని అన్నారు. ఎవరిపై కేసులు పెడదామా, ఎవరిని బెదిరించుదామా, ఎలా సంపాదించుకుందామా అనే ధ్యాస తప్ప అభివృద్ధిపై లేదన్నారు. రాష్ట్రం విడిపోయినప్పుడు ఆంధ్రప్రదేశ్ ను, అంతకుముందు హైదరాబాదును చంద్రబాబు నాయుడు ఏ విధంగా అభివృద్ధి చేశాడో అందరికీ తెలుసన్నారు. అభివృద్ధి సంక్షేమానికి, కొత్త కొత్త మార్పులకు నాంది పలికిన గొప్ప రాజనీతిజ్ఞుడు చంద్రబాబు నాయుడు అని నాగేశ్వరరావు అన్నారు. మళ్లీ రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసు అంతా జగన్నాటకమని, ఆ కేసులో చంద్రబాబు పాత్ర పై ఎలాంటి ఆధారాలు లేవని ప్రజలకు తెలిసిపోయింది అన్నారు. తనకు అంటిన బురదను బాబు గారికి అంటించేందుకు జగన్మోహన్ రెడ్డి ఎంత ప్రయత్నించినా సాధ్యం కాదన్నారు. ప్రజలంతా బాబు గారికి మద్దతు పలకాలని నాగేశ్వరరావు కోరారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జివిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెళ్ల వెంకట సుబ్బారావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు, నియోజకవర్గం క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, నాయకులు కంద్రా మాల్యాద్రి, వలేటి నరసింహం, ఉమ్మనేని సుబ్బారావు, గుత్తా కొండయ్య, పరిటాల భాస్కర్, కాకుమాని ఆంజనేయులు, ఎస్ కే ఖాజావలి, బోయిళ్ళ సీతయ్య, బోయిళ్ళ కొండపనాయుడు, సోమేపల్లి మాలకొండయ్య, సింగమనేని సుబ్బారావు, సోమేపల్లి రవి, మన్నం మాల్యాద్రి చెరుకూరి తుఫాన్ రావు, సి.హెచ్ మాల్యాద్రి, కల్లూరి వెంకటేశ్వర్లు, దివి మాధవరావు, కూనం నరేంద్ర, షేక్ సలాం, చుండూరి శీను, ముచ్చు వేణు, బద్దిపూడి శిఖామణి, మనికే మాల్యాద్రి, ఆర్.ఆదిశేషు, సిహెచ్ బాలయ్య, బి. కుమార్, మాదాల రవికుమార్, నత్తా మాల్యాద్రి, పి. మురళి, మహిళా నాయకులు నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి బత్తిన అదెమ్మ, అల్లం సుమతి, కల్లూరి శైలజ, కంసాని మయూరి, అశ్విని, మానస, ధనలక్ష్మి, రసూల్ బి, లక్ష్మీదేవి, సుధ, శారద, మమత, లక్ష్మీ, రత్తమ్మ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మోత మోగిస్తే.. తాడేపల్లి దద్దరిల్లాలి

- చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ ప్రతి ఒక్కరు స్పందించండి
- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పరిటాల సునీత పిలుపు
- వెంకటాపురంలో బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన




**రాప్తాడు (చైతన్యరథం) :** టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ శుక్రవారం సాయంత్రం మాజీ మంత్రి పరిటాల సునీత తన స్వగ్రామం వెంకటాపురంలో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. మాజీ మంత్రితో పాటు గ్రామస్తులు ఈ కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. చంద్రబాబుకు అనుకూలంగా నినాదాలు చేస్తూ సైకో జగన్ పాలన పోవాలని నినదించారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ గురించి ప్రజలకు వివరించారు. సైకో ప్రభుత్వాన్ని ప్రశ్నించి.. బాబుతోనే నేను అంటూ గొంతెత్తి చాటాలని ప్రజా చైతన్య కరపత్రాల్ని పంచుతూ 92612 92612 నంబర్ కు మిస్ట్ కాల్ ఇచ్చి చంద్రబాబు అరెస్టును వ్యతిరేకించాలని, బాబుతో నేను అని చాటి చెప్పాలని ఈ సందర్భంగా సునీత పిలుపునిచ్చారు.

**తాడేపల్లి దద్దరిల్లాలి..**

చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ నారా బ్రాహ్మణి ఇచ్చిన పిలుపు మేరకు ఇవాళ సాయంత్రం మోత మోగిద్దాం కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపునిచ్చారు. రాత్రి 7 గంటల నుండి 7.05 వరకు 5 నిమిషాల పాటు... గంట లేదా ప్లేట్ మీద గరిటెతో కొట్టాలని లేదా విజిల్ వేయాలన్నారు. రోడ్డు మీద వాహనంతో ఉంటే హారన్ కొట్టాలన్నారు. ఐదు కోట్ల మంది ఆంధ్రులు ఒక్కటిగా ఇంట్లో ఉన్న, ఆఫీసులో ఉన్నా లేదా ఇంకా ఎక్కడ ఉన్నా కూడా మోత మోగిద్దాం కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు మీరు చేసిన కార్యక్రమాల్ని సోషల్ మీడియా ద్వారా కూడా షేర్ చేయాలని అమె విజ్ఞప్తి చేశారు ఈ మోత మోగిస్తే తాడేపల్లి దద్దరిల్లాలని పరిటాల సునీత అన్నారు. చంద్రబాబు అరెస్టుపై ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు స్పందించాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. అప్పుడైనా ఈ సైకో ప్రభుత్వానికి బుద్ధి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు

## వరుపుల సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

**ప్రత్తిపాడు (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రత్తిపాడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష శిబిరం గత 19 రోజులుగా నిర్వహించడం జరుగుతుంది. ప్రత్తిపాడు మండలం ఏడవ(7) క్లస్టర్ పరిధిలో గల గ్రామాల నాయకులు ,కార్యకర్తలు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా అధ్వర్యంలో రిలే నిరాహార దీక్షా శిబిరంలో కూర్చుని నిరసన తెలియజేయడం జరిగింది...., 19వ రోజు దీక్షలో పాల్గొన్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప జేసిన నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్య లో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.



## చంద్రబాబుకు మద్దతుగా ఒంగోలులో ట్రాన్స్ జెండర్ల నిరసన

- వైసీపీ సర్కార్ అక్రమాలకు నిలయంగా మారిందని మండిపాటు




**ఒంగోలు (చైతన్యరథం):** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడి అరెస్టుకు వ్యతిరేకంగా ప్రకాశం జిల్లా ఒంగోలులో ట్రాన్స్ జెండర్లు నిరసన వ్యక్తం చేశారు. ఒంగోలులోని టీడీపీ పార్టీ కార్యాలయంలో.. చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టుకి సంఘీభావంగా ట్రాన్స్ జెండర్లు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తమ కోసం ఎన్నో పథకాలు తీసుకువచ్చి.. ఆదుకున్నారని ట్రాన్స్ జెండర్స్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న వైసీపీ పరిపాలనలో తమకు ఎంతో అన్యాయం జరుగుతుందన్నారు. వైసీపీ సర్కార్ అక్రమాలకు నిలయంగా మారింద న్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తమకు కోసం తీసుకువచ్చిన పథకాల వల్ల తాము నేటికి లబ్ది పొందు తున్నామని ట్రాన్స్ జెండర్ దుర్గ తెలిపారు. రాష్ట్రంలో ఎవరైనా ప్రజా సమస్యల గురించి మాట్లాడితే వారిపై వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి వారిని వేధిస్తున్నారని దుర్గ ఆరోపించారు.

## ఆంధ్రప్రదేశ్‌కు ఇవి చీకటి రోజులు : కిడారి

- రాష్ట్ర చరిత్రలో అత్యధిక కాలం సీఎంగా పనిచేసింది చంద్రబాబే



**అరకు (చైతన్యరథం) :** ప్రజాస్వామ్యానికి ఇవి చీకటి రోజులని ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు నాయుడుని అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చెయ్యడం దారుణమని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. అరకువేలి మండలం పద్మాపురం పంచాయతీలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అధ్వర్యంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగాటీడీపీ నాయకులు , కార్యకర్తలతో కలిసి అక్రమ అరెస్ట్ కోసం ప్రజలకు తెలియజేస్తూ ఇంటింటికీ తిరిగి 'బాబుతో నేను' కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ..తెలుగు ప్రజల యొక్క ఉనికిని ప్రపంచానికి చాటి చెప్పిన చంద్రబాబుపై ఆధారాలు లేని కేసులు బనాయించి అరెస్ట్ చెయ్యడం దుర్మార్గమైన చర్య. ఇది ప్రపంచంలో ఉన్న ప్రతి తెలుగు వారికి జరిగిన అవమానమని తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్చుకోలేక అసహనంతో ఈ వైసీపీ జగన్ ప్రభుత్వం విధంగా అరెస్ట్ చెయ్యడం పిరికిపంద చర్యనని ఎవరెన్ని కుట్రలు చేసినా చంద్రబాబు కడిగిన ముత్యంలా అక్రమ అరెస్టును చేదించుకొని వస్తారని చంద్రబాబు మీద నింద వెయ్యడం సూర్యుని వెలుగుకి చెయ్యి అడ్డు పెట్టడమే అంటూ తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వం తెలుగు ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పి,చంద్రబాబుని వెంటనే విడుదల చేయాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ వెంట మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, క్లస్టర్ ఇంచార్జీ లు సాయిరాం, రమేష్ , యూనిట్ ఇంచార్జీ లు ద్రౌపతి కళావతి, సూకరత్నం, అప్పలరాజు, శెట్టి రాజు, వార్డు సభ్యులు రాము, ప్రసాద్, టీడీపీ నాయకులు గొన్ను మోహన్, మహిళలు కొండమ్మా, దీన తదితరులు పాల్గొన్నారు.

# నేరస్తులకు అభయహస్తమా?

- బడుగు బలహీన వర్గాలను చంపుకుతింటున్న జగన్ ముఠా
- బాధిత కుటుంబం కన్నీరు.. హంతకులు డాన్సులు : మన్నవ మోహనకృష్ణ



**గుంటూరు పశ్చిమ (చైతన్యరథం):** "రాష్ట్రంలో పరిపాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారింది. దీంతో నేరస్తులు స్వైర విహారం చేస్తున్నారు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలను జగన్ ముఠా చంపుకుతింటుంది. అధినేత జగన్‌రెడ్డి ప్రోద్బలంతో వైసీపీ కిరాయి మూక రాష్ట్ర వ్యాప్తంగా రెచ్చిపోతుంది. రేపల్లె నియోజక వర్గంలో అమర్నాథ్‌గౌడ్ అనే పదో తరగతి పిల్లాడిని వైసీపీ నేతల ప్రోద్బలంతో కొందరు యువకులు పెట్రోల్ పోసి తగుల బెట్టి చంపేశారు. అధికారపార్టీ ఎమ్మెల్సీ అనంతబాబు దగ్గర డ్రైవర్‌గా పనిచేసి మానేసిన సుబ్రహ్మణ్యంను కొట్టి చంపేసి, రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించి అరెస్టై, జైలుకు వెళ్లి వచ్చాడు. మాజీ మంత్రి వై.ఎస్.వివేకానందరెడ్డిని గత ఎన్నికలకు ముందు అత్యంత ఘోరం గా హత్య చేశారు. ఈ కేసులో సీబీఐ విచారణ కోరిన జగన్ అనంతరం ఆ కేసు ను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారు. ఇలా ఒకటి కాదు, రెండు కాదు... బిడ్డను కోల్పోయిన తల్లిదండ్రులు, తండ్రిని కోల్పో యిన కుమార్తె, భర్తను కోల్పోయిన భార్య ఆవేదనతో, ఆర్తనాదాలు చేస్తూ కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. బాధిత కుంటుం బాలు కన్నీరు కారుస్తుంటే... హంతకులు మాత్రం డాన్సులు చేస్తూ యధేచ్ఛగా బయట తిరుగుతున్నారు." అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం గుంటూరులో నిర్వ హించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అమర్నాథ్‌గౌడును అత్యం త దారుణంగా హత్య చేసిన నిందితులు నేడు బెయిల్‌పై వచ్చి దర్జాగా తిరుగు తున్నారని, మొన్న వినాయకచవితి ఉత్సవా ల్లో ఉత్సాహంగా డాన్సులు వేస్తూ కనిపించడాని అన్నారు. ఎమ్మెల్సీ అనంత బాబును పార్టీ నుండి సస్పెండ్ చేసేశామని జగన్‌రెడ్డి, ఆయన వర్గం నేతలు చెబుతుంటే.. అదే అనంతబాబు మొన్నటికి మొన్న జరిగిన వైఎస్ఆర్సీపీ ఎల్పీ సమావే శంలో దర్జాగా పాల్గొన్నాడమే కాకుండా... అసెంబ్లీలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులతో చెట్టా పట్టాలేసు కుని తిరగడం గమనర్హమన్నారు. ముఖ్య మంత్రి సొంత చెల్లెలు వై.ఎస్.సునీతారెడ్డి తండ్రిని చంపిన వారిని పట్టుకోవాలని, న్యాయం చేయాలని కోర్టుల చుట్టూ తిరుగుతోందని, అదే కేసులో నిందితుడిగా అనుమానిస్తున్న అవినాష్‌రెడ్డిని అదుపు లోకి తీసుకునేందు కు సీబీఐ అధికారులు వెళ్తే వైసీపీ రౌడీ మూకలను అడ్డుగా పెట్టి అరెస్టు చేయనీయకుండా అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనార్టీలు అంటూ ఊదం "గొట్టే జగన్‌రెడ్డికి ఇవి కనిపించడం లేదా? చట్టం ముందు అందరూ సమానమే, ఎవరు తప్పు చేసినా 21 రోజుల్లో శిక్ష వేస్తామని హోరెత్తించే జగన్‌రెడ్డికి ఈ కేసుల్లోని నేరస్తులపై ఏం చర్యలు తీసుకున్నారో సమాధానం చెప్పగలరా? ఇది నేరస్తులకు జగన్‌రెడ్డి ప్రోత్సాహం అందిస్తున్నట్లు కాదా? అని మన్నవ మోహనకృష్ణ ప్రశ్నించారు. ఏ తప్పూ చేయకున్నా, నేరం జరిగింది అనేందుకు చిన్న ఆధారం కూడా లేకపోయినా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేసి జగన్ అండ్ కో పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. రాష్ట్రంలోని ప్రజలంతా వైసీపీ అరాచక, దౌర్జన్య మోసపూరిత పాలన నుంచి విముక్తి కావాలని... నిన్ను భరించలేం జగన్ రెడ్డి అంటుంటే... సీఎం జగన్‌రెడ్డి మాత్రం ఆంధ్రాకు మళ్లీ జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం చేపట్టడం సిగ్గుచేటు అన్నారు. నాలుగున్నరేళ్లలో రాష్ట్రాన్ని నలభై ఏళ్లు వెనక్కి నెట్టి... సిగ్గులేకుండా మళ్లీ జగనే కావాలి అంటూ ప్రచారం చేసుకోవడం దిక్కుమాలిన చర్య అని మోహనకృష్ణ మండిపడ్డారు.

# తణుకులో మెడకు ఉరి తాళ్లు తగిలించుకొని నిరసన

- ఆరుమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో వినూత్న నిరసన



**తణుకు (చైతన్యరథం) :** మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టుకు నిరసనగా పశ్చి మగోదావరి జిల్లా తణుకులో తెలుగుదేశంపార్టీ శ్రేణులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. టీడీపీ శ్రేణులు, శెట్టిబలిజ సంఘం నాయకులు చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ వారి మెడలకు ఉరి తాళ్లు తగిలించుకొని నిరసన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరాల్లో ముఖ్యమంత్రి జగన్ వ్యవస్థలన్నిటికీ ఉరితాడు వేశారని టీడీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆక్షేపించారు. సీఎం జగన్ పాలనలో మానవ హక్కుల పరిస్థితి దయనీయంగా ఉందని అయన అన్నారు. చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి.. అయనను జైలులోనే ఉంచాలనే ఆలోచనలో సీఎం జగన్ ఉన్నారని రాధాకృష్ణ వ్యాఖ్యానించారు. చట్టాన్ని తుంగలో తొక్కుతున్న వైసీపీ ప్రభుత్వాన్ని రాబోయే రోజుల్లో ప్రజలే ఉరితాడు వేసి బంగాళాఖాతంలో కలిపేస్తారని రాధాకృష్ణ హెచ్చరించారు.

# ప్రజా క్షేత్రంలో జగన్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారు

- 17వ రోజు రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపిన సౌమ్య
- రాష్ట్ర రైతు సంఘం నాయకులు ఎర్నేని నాగేంద్రనాథ్ మృతికి సంతాపం



నందిగామ (చైతన్యరథం) : రైతుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శుక్రవారం నాడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, వెంటనే నారా చంద్రబాబు నాయుడుని విడుదల చేయాలని "బాబు కోసం మేము సైతం" అంటూ మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలలో భాగంగా 17వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న కంచికచర్ల మండలం కొత్తపేట, కీసర నందిగామ మండలం మునగచర్ల గ్రామాల మహిళ నేతలకు మరియు తెదేపా నేతలకు జనసేన నేతలు మరియు స్థానిక తెదేపా నేతలతో కలిసి దండలను వేసి దీక్షను ప్రారంభించి వారి దీక్షకు మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య సంఘీభావం తెలియజేశారు.

అనంతరం రాష్ట్ర రైతు సంఘం నాయకులు ఎర్నేని నాగేంద్రనాథ్ మృతికి సంతాపం తెలియజేస్తూ, తెదేపా శ్రేణులతో కలసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఓటమి భయంతోనే చంద్రబాబునాయుడుపై, లోకేశ్‌పై అక్రమ కేసులు పెడుతున్నారు. చంద్రబాబు నాయుడు, లోకేష్‌ను అరెస్ట్ చేస్తే టీడీపీ శ్రేణులు భయభ్రాంతులకు గురవుతారని వైసీపీ పార్టీ వారు కుతంత్రాలు చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌కు తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారు. చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటికి వస్తారు.

నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లను కుట్రపూరితంగా తొలగిస్తున్నారు. అప్రమత్తంగా ఉండాలి. పరిపాలన చేయడం చేతగాక జగన్మోహన్ రెడ్డి చతికిల పడ్డాడు. అధికారంలోకి వచ్చిన వైసీపీ పాలకులు గడిచిన నాలుగేళ్లలో లక్షల కోట్లు దోచు కున్నారు. చంద్రబాబు నాయుడుని జైల్లో పెట్టి వైసీపీ పొందేది తాత్కాలిక ఆనందమే ఎలాగూ ఓడిపోతున్నాం టీడీపీపై బురదజల్లి పోవాలన్నది వైసీపీ యోచన ఆమె అన్నారు.

## రాష్ట్రంలో వెంటిలేటర్ పై వున్న న్యాయాన్ని బ్రతికించండి



- డాక్టర్ సెల్ క్లస్టర్4 గ్రామాల రిలే నిరాహారదీక్షలో కోరిన బండారు సత్యానందరావు

కొత్తపేట (చైతన్యరథం): అక్రమ అరెస్టులతో వెంటిలేటర్ పై వున్న న్యాయాన్ని బ్రతికించాలని డాక్టర్ సెల్,క్లస్టర్ – 5 ఆద్వర్యంలో జరిగిన రిలే నిరాహారదీక్ష శిబిరంలో కొత్తపేట నియోజక వర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు కోరారు. చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టుకు నిరసనగా 17 వ రోజు రావులపాలెం పార్టీ కార్యాలయం వద్ద రిలే నిరాహారదీక్ష చేపట్టారు.

ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ జగన్ పాలనలో న్యాయం చావు బ్రతుకుల్లో వుందని, అన్యాయం, అక్రమం, అధర్మం మాత్రమే రాష్ట్రంలో బ్రతికున్నాయని అన్నారు. చావు బ్రతుకుల్లో వున్న మనిషిని దాక్టర్లు ఎలా బ్రతికిస్తారో అదే విధంగా రాజ్యాంగాన్ని కాపాడే గవర్నర్, రాష్ట్రపతులు ఆంధ్రప్రదేశ్ లో న్యాయాన్ని బ్రతికించాలని సత్యానందరావు కోరారు.



రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులతో కలసి డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట గ్రామ శివారు ఏనుగుల మహల్ నందు దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన శ్రీ చక్ర మహామేరు ఆలయం నందు చంద్రబాబు త్వరగా జైలునుండి బయటకు రావాలని, ఆరోగ్యం బావుం దాలని, వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించడం జరిగింది.

## మల్లవరం మాజీ సర్పంచ్ సత్యం సుభాష్ చంద్రబోస్ కన్నుమూత



- బోస్ పార్థివ దేహానికి నివాళులర్పించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ

గోకవరం (చైతన్యరథం) : గోకవరం మండలం మల్లవరం గ్రామానికి చెందిన రాష్ట్ర టిడిపి కార్యదర్శి, మల్లవరం మాజీ సర్పంచ్, మాజీ సొసైటీ చైర్మన్ సత్యం సుభాష్ చంద్రబోస్ (70) అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ మల్లవరం చేరుకుని ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుమారులు శ్యామ్, వెంకట్ రాజాలను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ మరణం తెలుగుదేశం పార్టీకి నాకు తీరని లోటని ఆయన మల్ల వరం సర్పంచిగా సొసైటీ చైర్మన్‌గా ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలని ప్రస్తుతం రాష్ట్ర టీడీపీ కార్యదర్శిగా టిడిపికి సేవలందిస్తున్న ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, రేఖ బుల్లి రాజు, యిదుదుల అర్జునరావు, మరిసే అప్పారావు మల్లవరం టీడీపీ గ్రామ టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జీపీఎస్ పేరుతో ఉద్యోగులని దగా చేసిన జగన్ : సప్తగిరి

- జగన్ భజన చేస్తున్న ఉద్యోగ సంఘాల జాడ ఎక్కడ... టీడీపీ నాయకుల సూటి ప్రశ్న
- ఉద్యోగస్తులకు న్యాయం చేయకపోతే వారితో కలిసి పోరాటానికి సిద్ధం




**చిత్తూరు** (చైతన్యరథం) : జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్ర చేస్తున్నప్పుడు అధికారంలోకి వచ్చిన వారం రోజులకంతా సీపీఎస్‌ను రద్దుచేసి( ఓపీఎస్) పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెడతానని చెప్పి దాదాపు రాష్ట్రంలో ఉన్న లక్షలాదిమంది ఉద్యోగస్తుల కుటుంబాల ఓట్లని కొల్లగొట్టాడని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆరోపించారు. విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ..జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అయిన తర్వాత ఇప్పుడు జీపీఎస్ అనే కొత్త పథకం పేరుతో ఉద్యోగస్తులకు కుచ్చుటోపి పెట్టదానికి అసెంబ్లీలో బిల్లు పాస్ చేయడం అనేది ఉద్యోగస్తుల దగా చేయడమే అవుతుంది. కనీసం ఉద్యోగ సంఘాలతో జీపీఎస్ గురించి చర్చించకుండా ఉద్యోగస్తులు జీవితాలతో చెలగాటమాడుతున్నారు జగన్మోహన్ రెడ్డి. ఉద్యోగస్తులు దాచుకున్న డబ్బుతోనే వారికి పెన్షన్ ఇచ్చి అ పథకంకు జీ. పి.ఎస్ అనే పేరు పెట్టడం విడ్డూరంగా ఉంది. శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రరెడ్డి మాట్లాడుతూ ఓపీఎస్ అమలు చేస్తే అప్పు పుట్టదని చెప్పడం ఆర్థిక మంత్రి మూర్ఖత్వానికి నిదర్శనం.

కేవలం ఉద్యోగస్తుల యొక్క భవిష్యత్తును తాకట్టుపెట్టి అప్పు తెచ్చు కోవడానికి జిపిఎస్ పథకాన్ని తీసుకురావడం దురదృష్టకరం. అర్థిక మంత్రికి అర్థిక వ్యవహారాల పైన కనీసం అవగాహన లేకపోవడం విడ్డూరంగా ఉంది. ఉద్యోగ సంఘాలు తమ నిరసన వ్యక్తం చేస్తే వాళ్లపైన బైండోవర్ కేసులు పెట్టడం, వాళ్ళ ఇంటి దగ్గరకు వెళ్లి వాళ్ళ కుటుంబ సభ్యులను బెదిరించడం దురదృష్టకరం. రాష్ట్రంలో ఒక నియంత పరిపాలన జరుగుతుంది. కాంట్రాక్టు ఉద్యోగస్తుల్ని పెర్మనెంట్ చేసినారని కొన్ని ప్రధానమైన ఉద్యోగ సంఘాలు, ముఖ్యమంత్రికి భజన చేసే బ్యాచి, పాలాభిషేకాలు అభిషేకాలు చేస్తున్నారు. లక్షలాదిమంది ఉద్యోగస్తులు డిమాండ్ చేస్తున్న ఓ పి ఎస్ ని అమలు చేయకుండా ఉంటే... ఈ ఉద్యోగ సంఘాలు ఎందుకు స్పందించడం లేదని తెలుగుదేశం పార్టీ నాయకులు సూటిగా ప్రశ్నించారు? ఇప్పటికైనా ఉద్యోగస్తుల జీవితాలతో చెలగాటమాడితే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, బటన్ల నొక్కే ముఖ్యమంత్రి కి, ఉద్యోగస్తులు బటన్ నొక్కి తగిన విధంగా గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ యొక్క మీడియా సమావేశంలో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ ,తవణంపల్లి మండల పార్టీ కార్యదర్శి మధు యాదవ్, జిల్లా క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షుడు గిరిబాబు,మండల్ బీసీ సెల్ అధ్యక్షుడు వినాయక, మైనార్టీ సెల్ నియోజకవర్గ కార్యదర్శి షబ్బీర్ భాష, నియోజకవర్గ బీసీ సెల్ అధికార ప్రతినిధి ధరణి ప్రకాష్, లు పాల్గొన్నారు.

## టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టు అక్రమం

- సిల్క్ డెవలప్మెంట్‌పై వాస్తవాలు ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ



విజయవాడ (చైతన్యరథం) : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగానే అక్రమకేసులు బనాయించి జైల్లో పెట్టారని సిల్క్ డెవలప్మెంట్ లో ఎలాంటి అవినీతి జరగలేదనే విషయాన్ని ప్రజలకు తెలియజేస్తూ విజయవాడ సెంట్రల్ నియోజక వర్గంలో టీడీపీ నేతలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. మీతోనే మేము దేనికైనా అంటూ స్థానిక 64వ డివిజన్ పరిధిలో టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్ అధ్వర్యంలో టీడీపీ కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఆధారాలు లేకుండానే చంద్రబాబును 21 రోజులుగా జైల్లో ఉంచారని, అధారం లేకుండానే అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. యువత అందరితో చంద్రబాబునాయుడుకి మద్దతుగా మిస్డ్ కాల్ ఇవ్వాలని కార్యకర్తలు కోరారు.

ఈ కార్యక్రమంలో 64 డివిజన్ ఇంచార్జ్ పలగాని శివ, ఎన్టీఆర్ జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, సూరవరపు నాగరాజు, డివిజన్ తెలుగు మహిళా అధ్యక్షురాలు తేళ్ల భవాని, కోరాడ రమణ, గోల్డ్ షాప్ రాజేష్, బలుగూరి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## నేను సైతం బాబుకి తోడుగా.. 'మేము సైతం' రిలే నిరాహారదీక్ష



తిరువూరు (చైతన్యరథం) : బాబు తో నేను బాబుకి తోడుగా ఒక నియంత పై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహార దీక్ష తిరువూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు పర్వతం శ్రీనివాసరావు, తిరువూరు మండల బీసీ సెల్ అధ్యక్షులు వాకాదాని లక్ష్మీనారాయణ, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు మీనుగు శ్రీనివాసరావు, గంపలగూడెం మండల బీసీ సెల్ అధ్యక్షులు అంజనేయులు, ఏ కొండూరు మండల బీసీ సెల్ అధ్యక్షులు ముతకవరపు హరిబాబు, అధ్యర్యంలో 17వ రోజున తిరువూరు పట్టణం, జై భావి సెంటర్‌లో దీక్షను ప్రారంభించిన, తిరువూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి శావల దేవదత్, ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్య దర్శి వాసం మునియ్య , మండల పార్టీ అధ్యక్షులు వెదురు వెంకట నర్సి రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు బొమ్మసాని ఉమా మహేష్, కౌన్సిలర్ షేక్ అబ్దుల్ హుస్సేన్, జీడిమళ్ల సత్యవతి, నాళ్ల సురేంద్ర, పట్టణ ప్రధాన కార్య దర్శి సింధు శ్రీను టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా క్షేత్రంలో మాదే తుది విజయం






ఆళ్లగడ్డలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న టీడీపీ శ్రేణులు



చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా అనకాపల్లిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ శ్రేణులు



శ్రీశైలంలో నియోజకవర్గంలోని ఆత్మకూరులో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు



రాజంపేటలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు



కోడూరులో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు




హిందూపురంలో శ్రేణులతో కలిసి ఆందోళన వ్యక్తం చేస్తున్న నాయకులు



కొడుమూరులో ఆకేపోగు ప్రభాకర్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు



కడపలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఆర్. మాధవిరెడ్డి



రాజమండ్రిలో యాగం చేపడుతున్న మాజీ మంత్రి జవహర్ తదితరులు



ఎమ్మిగనూరులో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



విశాఖలో పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



జమ్మలమడుగులో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న భూపేష్ రెడ్డి



గుంతకల్లులో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న జితేంద్రగౌడ్



మాచర్ల పట్టణంలో కార్యకర్తల రిలే నిరాహార దీక్ష



కుప్పంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు

# ప్రజా క్షేత్రంలో మాదే తుది విజయం





చిత్తూరులో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



కదిరిలో కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష



రావులపాలెంలో వినూత్న రీతిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



మదనపల్లెలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న దొమ్మలపాటి రమేష్ కార్యకర్తలు



నగిరిలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు



చంద్రబాబు క్షేమంగా కేసుల నుంచి బయటకు రావాలని కోరుతూ గుంటూరులో ఆలపాటి రాజా పూజలు



జీ.డీ నెల్లూరులో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తున్న శ్రేణులు




రావికమతం మండలం మేడివాడ గ్రామంలో రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతున్న జనసేన నాయకులు



అనంతపురంలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు



కనిగిరిలో చీపుర్లతో వినూత్న రీతిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న తెలుగు మహిళలు



కొత్తపేట మండలంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న బండారు సత్యానందరావు తదితరులు



రాయచోటిలో టీడీపీ శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న రమేష్ కుమార్ రెడ్డి



పెనుకొండలో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న బీకే పార్థసారథి



మడకశిరలో ఆధ్వర్యంలో శ్రేణుల ప్రచారం



ఉరవకొండలో నీటిలో దిగి ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు

# ప్రజా క్షేత్రంలో మాదే తుది విజయం




ధర్మవరంలో ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న కార్యకర్తలు



చంద్రబాబు అరెస్టుకు నిరసనగా శిరోముండన కార్యక్రమం చేపడుతున్న కార్యకర్తలు


దర్శి నియోజకవర్గంలోని దొనకొండ మండలం టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష


అమలాపురంలో నీళ్లలో దిగి ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



జగ్గయ్యపేటలో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు


తిరువూరులో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు


వేమూరులో కొల్లూరులో మండలంలో దోనేపూడిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు


నిడదవోలులో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న బూరుగుపల్లి శేషరావు


నిడదవోలులో తెలుగు మహిళల నిరసన


నందిగామలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు


విజయవాడలో కేశినేని నాని ఆధ్వర్యంలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న ఎమ్.ఎస్ బేగ్



అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురంలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష


చంద్రబాబుపై ఉన్న అక్రమ కేసులు తొలగిపోవాలని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న టీడీపీ కార్యకర్తలు


కొవ్వూరు నియోజకవర్గంలో త్రిసభ్య కమిటీ దీక్ష


కొవూరు శ్రేణులతో కలిసి దీక్ష చేపడుతున్న భూపేష్ రెడ్డి

# ప్రజా క్షేత్రంలో మాదే తుది విజయం




ధర్మవరంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న శ్రేణులు


ఆదోనిలో మైనార్టీ సోదరులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మీనాక్షినాయుడు


కాకినాడలో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు


రాజమహేంద్రవరంలో గోదావరి పరవళ్ల మధ్య ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు


కావాలిలో మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష


ఎర్రగొండపాలెంలో శ్రేణులతో కలిసి నిరాహార దీక్ష చేపడుతున్న గూడూరి ఎరిక్షన్ బాబు


ఏలూరులో బడేటి చంటి ఆధ్వర్యంలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష



మర్కాపురంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న టీడీపీ కార్యకర్తలు


డోన్ నియోజకవర్గంలో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న కార్యకర్తలు


ఉంగుటూరులో రోడ్లు ఊడ్చి నిరసన తెలుపుతున్న శ్రేణులు


ముసునూరు మెయిన్ సెంటర్లో ఒంటికాళ్లపై నిలిచి ఆందోళన వ్యక్తం చేస్తున్న టీడీపీ కార్యకర్తలు


పుట్టపర్తిలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న పల్లె రఘునాథరెడ్డి



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న బొండా ఉమా


విజయవాడలో చేతులకు బేడీలు వేసుకుని నిరసన తెలుపుతున్న గద్దె రామ్మోహన్‌రావు


రాప్తాడులో నీటిలో దిగి ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు



నంద్యాలలో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలకు సంఘీభావం తెలుపుతున్న ఎన్ఎమ్‌డి ఫరూక్



మైలవరంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు



చంద్రగిరిలో కార్యకర్తలతో కలిసి రోడ్డుపై ఆందోళన వ్యక్తం చేస్తున్న పులివర్తి నాని



పెదకూరపాడులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్



కందుకూరులో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతున్న ఇంటూరి శ్రీనివాసరావు



గురజాలలో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు



పెనమలూరులో ఆమరణ నిరాహార దీక్ష చేపడుతున్న బోడే ప్రసాద్



బనగానపల్లెలో బీసీ జనార్థన్ రెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



కాగడాల ప్రదర్శనను చేపడుతున్న కార్యకర్తలు



రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో శ్రేణుల నిరసన



గోపాలపట్నంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులకు సంఘీభావం తెలుపుతున్న మద్దిపాటి వెంకటరాజు



శింగనమలలో మోకాళ్లపై కూర్చోని చేతులకు సంకెళ్లు వేసుకుని రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు




గాజువాకలో పల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో చరసాలలో ఉన్నట్లు వినూత్న రీతిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు



చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ టీడీపీ శ్రేణుల కొవ్వొత్తుల ర్యాలీ



విశాఖలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షకు సంఘీభావం తెలుపుతున్న వెలగపూడి రామకృష్ణబాబు

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ: పార్లమెంటు ఉభయసభల్లోనూ ఆమోదం పొందిన ప్రతిష్ఠాత్మక 'మహిళా రిజర్వేషన్ బిల్లు' కు రాష్ట్రపతి ఆమోదం లభించింది. ఈ బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారంనాడు ఆమోదించారు. దీంతో ఈ బిల్లు చట్టరూపం సంతరించుకుంది.

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఉద్దేశించిన నారీ శక్తి వందన్ అధినియమ్ బిల్లును పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో భాగంగా సెప్టెంబర్ 19న లోక్‌సభలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రవేశపెట్టారు. చర్చ అనంతరం లోక్‌సభ ఏకగ్రీవంగా బిల్లును ఆమోదించింది. సెప్టెంబర్ 21న రాజ్యసభలో బిల్లు ప్రవేశపెట్టగా పెద్దలసభ సైతం బిల్లుకు ఆమోద ముద్ర తెలిపింది. ఉభయసభల ఆమోదం పొందిన బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర వేయడంతో మూడు దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. అయితే, చట్టం తక్షణం అమల్లోకి వచ్చే అవకాశాలు మాత్రం లేనట్టే. జనగణన, డీలిమిటేషన్ తర్వాత చట్టాన్ని అమల్లోకి తెస్తామని బిల్లుపై చర్చ సందర్భంగా ప్రధాని మోదీ లోక్‌సభకు తెలుపగా, 2024 ఎన్నికలు పూర్తికాగానే జనగణన ప్రారంభిస్తామని హోం మంత్రి అమిత్‌షా తెలిపారు.



ప్రస్తుత డీలిమిటేషన్ ప్రక్రియ 2026 వరకూ అమల్లో ఉండనుంది. దీంతో ఆ తర్వాతే డీలిమిటేషన్ జరగాల్సి ఉంటుంది.

## దేశం విజయపరంపరలతో కొత్త శక్తి పరవళ్లు తొక్కుతోంది: అమిత్‌షా




న్యూఢిల్లీ: స్వాంతంత్ర్య సిద్ధించిన గత 75 ఏళ్లలో దేశం సాధించిన అతిపెద్ద విజయం ఇదని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. జీ-20, చంద్రయాన్-3 విజయం, మిషన్ ఆదిత్య ఎల్-1, మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడంతో దేశం కొత్త శక్తితో పరవళ్లు తొక్కుతోందని అన్నారు. 75 ఏళ్ల ప్రయాణం ముగిసే సరికి అనేక రంగంలో దేశం విజయాలు చవిచూసిందని, అంతర్జాతీయ వేదికలపై మనను మనం నిరూపించుకున్నామని చెప్పారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శుక్రవారంనాడు జరిగిన పీహెచ్‌డీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ 118వ వార్షిక సదస్సులో అమిత్‌షా పాల్గొన్నారు.

జీ-20 ప్రెసిడెన్సీ, ఇస్రో చంద్రయాన్ విజయాలను ఈ సందర్భంగా అమిత్‌షా అభినంది స్తూ, దేశం 75 ఏళ్ల ప్రయాణంలో వరుస విజయాలతో కొత శక్తి సంతరించుకుందని అన్నారు. అనేక రంగాల్లో విజయాలను సొంతం చేసుకున్నామని, అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటుకున్నామని చెప్పారు. నూరవ స్వాతంత్ర్య దినోత్సవం నాటికి అన్ని రంగాల్లోనూ దేశం ముందంజలో ఉంటుందన్నారు. 'రైజింగ్ ఇండియా: యహీ సమయ్ హై, సహీ సమయ్ హై' అనే థీమ్‌ను సదస్సు కోసం ఛాంబర్ ఎంచుకోవడం శ్లాఘనీయమని అన్నారు.

## మేనక గాంధీపై ఇస్కాన్ వంద కోట్ల పరువునష్టం దావా

న్యూఢిల్లీ : గోశాలల్లో ఉన్న గోవుల్ని ఇస్కాన్ అమ్ముకుంటున్నదని బీజేపీ ఎంపీ మేనకా గాంధీ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ ఎంపీపై వంద కోట్ల పరువు నష్టం దావా దాఖలు చేసేందుకు ఇస్కాన్ సిద్ధమైంది. కోల్‌కతాలోని ఇస్కాన్ ఉపాధ్యక్షుడు రాధారమణ్ దాస్ మాట్లాడుతూ.. మేనకా గాంధీ వ్యాఖ్యలు దురదృష్టకరమని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇస్కాన్ భక్తుల్ని ఆమె వ్యాఖ్యలు బాధించాయని, ఆమెపై వంద కోట్ల పరువునష్టం కేసు వేసేందుకు న్యాయ ప్రక్రియ చేపట్టామని, ఇవాళ ఆమెకు నోటీసు జారీచేశామని ఆయన అన్నారు. మాజీ కేంద్ర మంత్రి, ఎంపీ అయిన ఆమె ఎటువంటి ఆధారాలు లేకుండా ఇంత పెద్ద సంస్థపై ఎలా ఆరోపణలు చేశారని రాధారామణ్ అన్నారు. కబేళాలకు గోవుల్ని అమ్ముకుంటు న్నారని, దేశంలో జరుగుతున్న అతిపెద్ద మోసమని బీజేపీ ఎంపీ మేనకా గాంధీ అన్నారు. ప్రభుత్వం నుంచి లబ్ది పొందుతన్న ఇస్కాన్, తమ గోశాలల్లో ఉన్న గోవుల్ని అమ్ముకుంటున్నట్లు మేనకా గాంధీ చేసిన ఆరోపణలనకు చెందిన వీడియో ఒకటి వైరల్ అవుతోంది. ఇటీవల ఏపీలోని అనంతపురంలో ఉన్న గోశాలను సందర్శించినట్లు ఆమె చెప్పారు. అక్కడ పాలు ఇచ్చే ఆవు ఒక్కటి కూడా లేదని, దూడలు కూడా లేవని, మొత్తం డెయిరిలో ఒక్కటి కూడా పాలిచ్చే ఆవు లేదని, అంటే అక్కడ ఉన్న ఆవుల్ని అమ్ముకున్నారని తెలుస్తోందని ఆమె



ఆరోపించారు.

బీజేపీ ఎంపీ చేసిన తీవ్ర ఆరోపణల్ని ఇస్కాన్ ఖండించింది. ఆ ఆరోపణలు నిరాధారమైనవని, తప్పుడువని ఇస్కాన్ పేర్కొన్నది. గోవులు, ఆవుల సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తామని ఇస్కాన్ జాతీయ ప్రతినిధి యుదిష్టర్ గోవింద దాస్ తెలిపారు. కేవలం ఇండియాలోనే కాదు, యావత్ ప్రపంచవ్యాప్తంగా తాము గోవుల్ని ఆదరించ నున్నట్లు ఆ సంస్థ వెల్లడించింది. గోవులకు జీవితాలను ప్రసాదిస్తున్నామని, వాటిని కబే ళాలకు అమ్మడం లేదని ఇస్కాన్ చెప్పింది. ఇస్కాన్ ప్రతినిధి తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో ఈ విషయాన్ని తెలిపారు.

## ఢిల్లీ జ్యూయలరీ షాపులో చోరీలో చత్తీస్‌ఘడ్‌లో దొరికిన దొంగలు



**- 18 కేజీల బంగారం స్వాధీనం**

న్యూఢిల్లీ: దక్షిణ ఢిల్లీలోని జాంగ్‌పుర ప్రాంతంలో ఉన్న ఉమ్రావో జ్యూయలరీ షాపులో గత ఆదివారం రాత్రి దొంగలు పడిన విషయం తెలిసిందే. ఆ జ్యూయలరీ షాపులో ఉన్న సుమా రు 25 కోట్ల విలువైన బంగారు ఆభరణాలను ఎత్తుకె ళ్లారు. అయితే ఆ జ్యూయలరీని ఎత్తుకె ళ్లిన ఇద్దర్ని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. చత్తీస్‌ఘడ్‌లోని దుర్గలో ఆ ఇద్దర్నీ అదుపులోకి తీసుకున్నారు. ఆ కేసులో ప్రస్తుతం విచారణ జరుగు తున్నది. ఆ ఇద్దరి వద్ద నుంచి సుమారు 12.50 లక్షల నగదు, 18 కేజీల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. జ్యూయలరీ షాపులో చోరీ చేసిన కేసులో బంగారాన్ని, నగదును సీజ్ చేసినట్లు బిలాస్‌పూర్ ఎస్పీ సంతోష్ సింగ్ తెలిపారు. చోరీ చేయడానికి ముందు దొంగలు ఆ బిల్డింగ్‌లో ఉన్న సీసీటీవీ కెమెరాలను డిస్‌కనెక్ట్ చేశారు.

లాకర్లు ఉన్న స్ట్రాంగ్‌రూమ్‌కు రంధ్రం చేసి మరీ దొంగలు చోరీకి పాల్పడ్డారు. నాలుగు అంతస్తులు ఉన్న ఆ బిల్డింగ్‌లోకి పై అంతస్తు నుంచి దొంగలు ప్రవేశించారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉన్న స్ట్రాంగ్‌రూమ్‌ను పగలగొట్టారు. స్ట్రాంగ్‌రూమ్‌లోకి ప్రవేశించేందుకు గోడకు భారీ రంధ్రాన్ని డ్రిల్ చేశారు. అక్కడ ఉన్న ఆభరణాలతో పాటు షోరూమ్‌లో డిస్‌ప్లే లో ఉన్న బంగారాన్ని కూడా ఎత్తుకెళ్లారు.

## కేరళలో భారీ వర్షం..

**- అలర్ట్ జారీ చేసిన ఐఎండీ**



కేరళ : రాష్ట్రాన్ని భారీ వర్షం ముంచెత్తింది. కొచ్చి, తిరువనంతపురం, అలప్పుజ, కాసర్‌గోడ్ తదితర ప్రాంతాల్లో శుక్రవారం భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు భారత వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. తిరువనంతపురం , అలప్పుజ, కన్నూరు, కాసర్‌గోడ్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మిగతా జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. అదేవిధంగా దేశంలోని పలు ప్రాంతాల్లో రానున్న రోజుల్లో తేలికపాటి నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.

తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఘాట్ ప్రాంతాల్లో 29వ తేదీన విస్తారంగా వర్షం కురుస్తుందని తెలిపింది. అదేవిధంగా కొంకణ్-గోవా, మధ్య మహారాష్ట్రలో సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 1 వరకు తేలికపాటి నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.

## ప్రచండ్ యుద్ధ విమానాల కొనుగోలుకు ఐఏఎఫ్ మొగ్గు : హెచ్‌ఏఎల్‌కు భారీ ఆర్డర్

న్యూఢిల్లీ : చైనా, పాకిస్తాన్ సరిహద్దుల్లో మోహరించేందుకు మరో 156 తేలికపాటి ప్రచండ్ యుద్ధ విమానాల కొనుగులోకు భారత వైమానిక దళం హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్)కు ఆర్డర్ ఇవ్వనుంది. భారత వైమానిక దళం, భారత సైన్యం ఇప్పటికే 15 ప్రచండ్ విమానాలను గత కొద్ది నెలలుగా వాడుతూ సంక్లిష్ట వాతావరణ పరిస్థితుల్లో వాటితో ట్రయల్స్ నిర్వహిస్తున్నాయి.

156 ప్రచండ్ విమానాలను కొనుగోలు చేయాలనే ప్రతిపాదనను ఐఏఎఫ్ ఇటీవల ప్రభుత్వం ముందుంచగా త్వరలో గ్రీన్‌సిగ్నల్ లభిస్తుందని ఆశిస్తున్నామని రక్షణ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు తెలిపారు. దేశీ పరిజ్ఞానంతో రూపొందిన తేలికపాటి యుద్ధ విమానాలను సేకరించాలని యోచిస్తున్నట్టు భారత వైమానిక దళ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌధరి సైతం ఇటీవల పేర్కొన్నారు. ఇక 156 విమానాల్లో 66 విమానాలను ఐఏఎఫ్ కొను గోలు చేయనుండగా, మిగిలిన 90 విమానాలు ఆర్మీ సేకరిస్తుంది. రెండు ప్రాజెక్టులు కలిపి రూ. 1.5 లక్షల కోట్ల విలువ కలిగి ఉంటుందని భావిస్తున్నారు.



## యువతిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన తల్లి, సోదరుడు



యూపీ : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో దారుణం చోటు చేసుకుంది. పెళ్లికి ముందే గర్భం దాల్చిందని యువతిపై ఆమె తల్లి, సోదరుడు పెట్రోల్‌పోసి నిప్పంటించారు. ఈ ఘటన హపూర్ జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

జిల్లాలోని నవాడా ఖుర్ద్ ప్రాంతానికి చెందిన 23 ఏళ్ల యువతి అదే గ్రామానికి చెందిన యువకుడిని ప్రేమించింది. ఈ క్రమంలో ఆ యువకుడితో గర్భం దాల్చింది. ఈ విషయం తెలుసుకున్న యువతి కుటుంబ సభ్యులు ఆగ్రహించారు. ఈ విషయం బయటకు తెలిస్తే కుటుంబ పరువు పోతుందని ఆమె తల్లి, సోదరుడు యువతిని సమీపంలోని అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లారు. అక్కడ ఆమెపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. 70 శాతం కాలిన గాయాలతోపడి ఉన్న యువతిని గుర్తించిన స్థానికులు వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం యువతి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని యువతి తల్లి, సోదరుడిని అదుపులోకి తీసుకున్నారు.

# వరుస దాడులతో దద్దరిల్లిన పాక్..

## గంటల వ్యవధిలోనే రెండు సూసైడ్ బ్లాస్ట్స్.. 55 మంది మృతి

పాకిస్థాన్ : మిలాద్ ఉన్ నబి వేళ పొరుగు దేశం పాకిస్థాన్ వరుస బాంబు దాడులతో దద్దరిల్లింది. శుక్రవారం మధ్యాహ్నం మొదటగా బలోచిస్తాన్ లోని మస్తుంగ్ జిల్లాలోని ఓ మసీదు వద్ద ఆత్మా హుతి దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడిలో సుమారు 52 మంది ప్రాణాలు కోల్పో యారు. ఆ తర్వాత గంటల వ్యవధిలోనే ఖైబర్ ఫంఖ్తుఖ్వా ప్రావిన్స్‌లోని హంగు జిల్లాలో గల ఓ మసీదు వద్ద మరో ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ దాడిలో కనీసం ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. మరో ఆరుగురు తీవ్రంగా గాయ పడ్డారు. మిలాద్ సందర్భంగా మసీదు వద్ద 30 నుంచి 40 మంది గుమిగూడి ఉన్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. రెండు ఘటనల్లో కలిపి ఇప్పటి వరకూ మొత్తం 55 మంది ప్రాణాలు కోల్పోయారు.



కాగా అంతకు ముందు బలోచిస్తాన్ జరిగిన దాడిలో 52 మంది ప్రాణాలు కోల్పోగా.. 100 మందికి పైగా గాయపడ్డారు. మదీనా మసీదు సమీపంలో మిలాద్ ఉన్ నబి ర్యాలీ తీసేందుకు జనం గుమిగూడిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. డీఎస్పీ గిశ్‌కోరి కారు వద్దే బాంబర్ తనను తాను పేల్చుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. బాంబు పేలిన ప్రాంతం చెల్లాచెదురైంది. శవాలన్నీ గట్టలుగా పడి ఉన్నాయి. తీవ్రంగా గాయ పడ్డవారిని క్వెట్టాకు తరలించారు. సమీపంలో ఉన్న అన్ని ఆసుపత్రుల్లో ఎమర్జెన్సీ విధించారు.

## టీవీ డిబేట్ లో పాక్ నాయకుల రభస



- ఒకరినొకరు జుట్టుపట్టి

పాకిస్థాన్ : ఏ దేశంలోనైనా ఎక్కడైనా నాయకులు ఒక్కలాగే ఉంటారనుకుంటా.. నలుగురూ చూస్తే నవ్వి పోతారన్న కనీస ఇంగితజ్ఞానం లేకుండా విచక్షణ మరిచి ప్రవర్తిస్తుంటారు. అలాంటి ఘటన పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ మరియు పాకిస్తాన్ ముస్లిం లీగ్ - నవాజ్ సెనేటర్ అఫ్నానుల్లా ఖాన్‌లకు మద్దతు ఇచ్చే న్యాయవాది షేర్ అఫ్జల్ మర్వాత్, టీవీ లైవ్ టెలి కాస్ట్ లో ఒకరినొకరు జుట్టు పట్టుకుని కొట్టుకున్నారు.

పాకిస్తాన్‌లోని ఒక ప్రైవేట్ న్యూస్ ఛానెల్‌లో, ప్రత్యర్థి పార్టీలకు చెందిన ఇద్దరు ప్యానెలిస్ట్‌ల మధ్య వాగ్వాదం తారాస్థాయికి చేరుకుంది. షేర్ అఫ్జల్ మార్వాత్ తన కుర్చీలో నుండి లేచి అఫ్నానుల్లా ఖాన్‌ను చెంపదెబ్బ కొట్టడంతో, ఖాన్ కూడా అతడిని జుట్టు పట్టుకుని కొట్టాడు. యాంకర్ వారిని శాంతింపజేయడానికి ప్రయత్నించి గొడవ సద్దుమణిగేలా చేశాడు.

# పైకిలేచిన వంతెన కిందకురాలేదు

**- టవర్ బ్రిడ్జ్ వద్ద ఆసక్తికర ఘటన**

**ఇంగ్లాండ్ :** ఇంగ్లాండ్‌లోని లండన్ టవర్ బ్రిడ్జ్ వద్ద ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. నదిలో పడవ ప్రయాణం కోసం దారి ఇచ్చేందుకు పైకిలేచిన బ్రిడ్జ్ వంతెన ఆ తర్వాత కిందకు రాలేదు. దీంతో అ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య తలెత్తింది.

లండన్‌లోని థేమ్స్ నదిపై టవర్ బ్రిడ్జ్‌ను నిర్మించిన విషయం తెలిసిందే. ఈ బ్రిడ్జ్ నదీ ప్రయాణానికీ, రోడ్డు రవాణాకూ వీలుగా నిర్మించారు. నదిలో పడవ ప్రయాణిస్తున్న సమయంలో ఈ బ్రిడ్జ్ పైకి లేస్తుంది. పడవ వెళ్లిపోగానే ఆ బ్రిడ్జి యథావిధిగా కిందకు దిగుతుంది. ఇది నిరంతరం జరిగే ప్రక్రియే. అ సమయంలో బ్రిడ్జ్‌కు ఇరువైపులా ఉన్న వాహనాలు నిలిచిపోతుంటాయి. అయితే, గురువారం నాడు అ బ్రిడ్జ్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. మధ్యాహ్నం సమయంలో ఓ పడవ నదిలో ప్రయాణిస్తున్న సమయంలో బ్రిడ్జ్ పైకి లేచింది. ఆ తర్వాత యథాస్థానానికి రాలేక పోయింది. దీంతో వంతెనపై నుంచి వెళ్లే వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ ఘటనతో లండన్ వీధుల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తింది.



ఈ టవర్ వంతెనను 1894లో నిర్మించారు. ఇది గ్రేటర్ లండన్ బారోగ్స్ అఫ్ టవర్ హామ్లెట్స్, లండన్‌లోని సౌత్‌వార్క్ మధ్య థేమ్స్ నదిపై నిర్మించబడింది. ఈ బ్రిడ్జి 76 మీటర్లు (250 అడుగులు) వెడల్పు, 240 మీటర్లు (800 అడుగులు) పొడవు ఉంటుంది. ఈ వంతెన థేమ్స్ నదికి 61 మీటర్లు (200 అడుగులు) ఎత్తులో ఉంటుంది. రోడ్డు, నదీ ప్రయాణానికి వీలుగా నిర్మించిన ఈ వంతెన పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

## భారత్‌తో బంధాన్ని పెంచుకునేందుకు కట్టుబడి ఉన్నాం

### స్వరం మార్చిన ట్రూడో

కెనడా : ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య విషయంలో భారత్‌పై అసాధారణ అరోపణలు చేసిన కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తాజాగా తన స్వరం మార్చారు. భారత్‌తో దృఢమైన సంబంధాలు ఏర్పరుచుకునేందుకు కట్టు బడి ఉన్నామంటూ చెప్పుకొచ్చారు. ఈ మేరకు గురువారం మాంట్రియల్‌లో మీడియాతో ట్రూడో మాట్లాడారు.



'భారతదేశం అభివృద్ధి చెందుతున్న ఆర్థిక శక్తి. భౌగోళిక రాజకీయాల పరంగా ముఖ్యమైన దేశం. భారత్‌తో దృఢమైన బంధాన్ని పెంపొందించుకునేందుకు మేము కట్టుబడి ఉన్నాం. మేం గతేడాదే మా ఇండో-పసిఫిక్ వ్యూహంతో ముందుకొచ్చాం. భారత్‌తో చట్టబద్ధ పాలనకు చాలా సీరియస్‌గా పనిచేస్తున్నాం' అని వ్యాఖ్యానించారు.

అదేవిధంగా నిజ్జర్ హత్య విషయంలో అమెరికన్లు తమతోనే ఉన్నారని ట్రూడో ప్రకటించారు. ఈ విషయంలో కెనడా, దాని మిత్రదేశాలు భారత్‌తో కలిసి నిర్మాణాత్మకంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అదే సమయంలో చట్టాలను అనుసరించే దేశంగా.. నిజ్జర్ హత్య విషయంలో వాస్తవాలను వెలికి తీసేందుకు మాతో కలిసి భారత్ పనిచేయాల్సిన అవసరం ఉందని ట్రూడో వ్యాఖ్యానించారు.

## వలసదారులకు నేను అనుకూలం : ఎలాన్ మస్క్



**టెస్లా :** వలసదారులకు తాను అనుకూలమని అన్నారు టెస్లా అధినేత, ట్విట్టర్ బాస్ ఎలాన్ మస్క్. టెక్సాస్ సరిహద్దు ప్రాంతాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఇందుకు సంబంధించిన వీడియోను మస్క్ ట్విట్టర్ (ఎక్స్)లో పోస్టు చేశారు.

టెక్సాస్ సరిహద్దు ప్రాంతం ఈగిల్ పాస్‌ను సందర్శించినట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో చాలా రోజులుగా వలసదారులు తిరుగుతున్నట్లు చెప్పారు. అయితే, కష్టపడి పనిచేసే నిజాయితీ గల వలసదారులను మాత్రమే అనుమతించాలని అన్నారు. ఇందుకోసం చట్టపరమైన ఇమ్మిగ్రేషన్‌ను సులభతరం చేయాలన్నారు. అక్రమంగా ప్రవేశించే వలసదారులను అడ్డుకోవాలన్నారు.

## నెల రోజులుగా రక్షణ మంత్రి మిస్సింగ్‌పై వీడని మిస్టరీ

చైనా : దాదాపు నెలరోజుల నుంచి చైనా రక్షణ మంత్రి లీషాంగ్ఫు అచూకీ లేకపోవటంపై ప్రభుత్వ వర్గాలు స్పందించాయి. రక్షణ మంత్రి అదృశ్యానికి సంబంధించి తమ వద్ద ఎలాంటి సమాచారం లేదని చైనా రక్షణ శాఖ అధికార ప్రతినిధి హు కియాన్ తెలిపారు. రక్షణ మంత్రి షాంగ్ఫుపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ జరుగుతోందా, అయనే రక్షణ మంత్రిగా ఉన్నారా అని విదేశీ మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు అయన ఏకవాక్య సమాధానం ఇచ్చారు. రక్షణ మంత్రి కనిపించకుండా పోవటానికి కారణాలు తనకు తెలియదని తెలిపారు. మార్చిలో కొత్తగా ఏర్పడిన చైనా కొత్త కేబినెట్‌లో రక్షణ శాఖ పగ్గాలు చేపట్టిన షాంగ్ఫు అగస్టులో జరిగిన ఆఫ్రికా-చైనా సదస్సులో పాల్గొన్న తర్వాత నుంచి కనిపించటంలేదు. జులైలో తొలగించబడిన విదేశాంగ శాఖ మాజీ మంత్రి కిన్ గాంగ్ తర్వాత ఈ ఏడాది కనిపించకుండా రెండో సీనియర్ మంత్రి షాంగ్ఫు. విదేశాంగ శాఖ మంత్రి కిన్‌గాంగ్‌ను ఎందుకు తప్పించారని కానీ, ఆయనతోపాటు ఆకస్మాత్తుగా ఎందుకు కనిపించకుండాపోయారనే విషయమై చైనా ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. చైనా విదేశాంగ, రక్షణ విధానాల్లో మార్పులకు మంత్రుల అదృశ్యమే సంకేతమని పేర్కొనటానికి ఇప్పటివరకు ఎలాంటి సూచనలు కూడా లేవు. ఎలాంటి కారణం లేకుండా ఉన్నతాధికారులు, ఇతరులు అదృశ్యం కావటం చైనా చాలా సాధారణ అంశంగా మారింది. కొన్ని నెలల తర్వాత అదృశ్యమైన వారిపై నేరాభియోగాలు ఉన్నాయనే ప్రకటన వెలువడటం రివాజుగా మారింది. అయితే ఇద్దరు మంత్రులు వెంటనే కనిపించకుండా పోవడం మాత్రం అసాధారణమని అభిప్రాయం



వ్యక్తమవుతోంది. చైనాలో మంత్రుల అదృశ్యంపై అమెరికా వ్యంగ్యాస్త్రాలు సంధించింది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కేబినెట్ ఇప్పుడు అగాథా క్రిస్టీ నవల దేన్ దేర్ వర్ నన్‌ను పోలినట్లు ఉందని జపాన్‌లోని అమెరికా రాయబారి ఇమాన్యుయేల్ ఈనెల ప్రారంభంలో ట్వీట్ చేశారు. అయన వ్యాఖ్యలను చైనా రక్షణ శాఖ అధికార ప్రతినిధి హుకియాన్ తోసిపుచ్చారు. అమెరికా-చైనా మిలిటరీ మధ్య సమాచార మార్గాలు లేవన్నారు. ఇరుదేశాల మధ్య సమస్యకు సమాచారలోపం కాదని, మిలిటరీ సంబంధాల పునరుద్ధరణకు అమెరికా తన విధానాలు మార్చుకోవాలని హు కియాన్ సూచించారు. అయితే వచ్చేనెలలో బీజింగ్‌లో జరిగే ప్రపంచ భద్రతా సదస్సుకు చైనా రక్షణ మంత్రి లీ హాజరవుతారా అని విదేశీ మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు రక్షణ శాఖ అధికార ప్రతినిధి హు కియాన్ సమాధానం దాటవేశారు. త్వరలోనే ప్రపంచ భద్రతా సదస్సుకు సంబంధించిన సమాచారం....వెల్లడిస్తామని పేర్కొన్నారు.